# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 15-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:119 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నా కెరీర్ కు 44 ఏళ్లు..

ప్రముఖ వ్యాపారవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తన కెరీర్ అనుభవాలను షేర్ చేస్తూ, జీవితంలో ఎదురయ్యే కష్టాలు మరియు సమస్యలు శాశ్వతం కాదని ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చారు. "నా కెరీర్ 44 సంవత్సరాలు పూర్తయింది. నేను నేర్చుకున్న ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఏ ఘటనా శాశ్వతం కాదు. కష్టమైన సమయాలు, ఒత్తిడి, ఎదురుదెబ్బలు...

### పైలట్లకు ఎతిహాద్ ఎయిర్ వేస్ హెచ్చరిక

గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం కూలి అందులోని 241 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై దర్యాప్తు చేసిన నిపుణుల కమిటీ.. ఇంధన స్విచ్ లు ఆఫ్ కావడం వల్లే విమానం కూలిపోయిందని తేల్చింది. తాజాగా ఈ నివేదిక బయటపెట్టడంతో మిగతా విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి.

## వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడమే
# కాంగ్రెస్ లక్ష్యం...

- వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు
- ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
- ఆనాడు తప్పులు చేసిందే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు
- పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి




ఖమ్మం,జూలై14((నిజం చెపుతాం)): కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు.

## రైతులు ప్రశ్నిస్తున్నా
# పట్టించుకోని ప్రభుత్వం

- కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది
- కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు



హైదరాబాద్,జూలై14(నిజం చెపుతాం):కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్షయం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి.

## సీనియర్ నటి సరోజాదేవి
# కన్నుమూత..

### బెంగళూరులో తుదిశ్వాస విడిచిన నటీమణి



చిత్ర పరిశ్రమలో మరో విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటి బి. సరోజా దేవి సోమవారం కన్నుమూశారు. ఆమె వయసు 87 సంవత్సరాలు. బెంగళూరులోని తన నివాసంలో బి. సరోజాదేవి తుదిశ్వాస విడిచారు. తెలుగు, కన్నడ, తమిళం సినిమాల్లో సరోజాదేవి నటించారు. ఆమె పలు భాషల్లో 200కు పైగా చిత్రాల్లో నటించారు. బి. సరోజాదేవి 1969లో పద్మశ్రీ పురస్కారం, 1992లో పద్మభూషన్ పురస్కారం అందుకున్నారు. మహాకవి కాళిదాసకు జాతీయ అవార్డు కూడా ఆమె అందుకున్నారు. పాండురంగ మహాత్మ్యం సినిమాతో బి. సరోజాదేవి తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. 1940 జనవరి 7న జరోజాదేవి బెంగళూరులో జన్మించారు. అలనాటి అగ్రహీరోలైన ఎన్టీఆర్ ఏఎన్ఆర్, ఎంజీఆర్, శివాజీగణేశన్ తో సరోజాదేవి నటించారు. చిన్నతనంలోనే సరోజాదేవి శాస్త్రీయ సంగీతం, నృత్యం నేర్చుకున్నారు. మహాకవి కాళిదాసు చిత్రంలో విద్యాధరి పాత్రలో సరోజాదేవి నటించారు. 1957 లోనే భూకైలాస్ సినిమాలో ఆమె నటించారు. 1959లో ఏఎన్ఆర్ తో పెళ్లి సందడి సినిమాలో నటించారు. తెలుగులో సరోజాదేవి నటించిన చివరి చిత్రం సామ్రాట్ అశోక. ఏఎన్ఆర్ తో పెళ్లికానుక, ఆత్మబలం, అమర శిల్పి జక్కన్నలో ఆమె నటించారు. 1963లో ఎన్టీఆర్, ఏఎన్ఆర్ తో శ్రీకృష్ణార్జునయుద్ధంలో సరోజాదేవి నటించారు

## కొత్త గవర్నర్లను నియమించిన
# రాష్ట్రపతి




- హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అశిమ్ కుమార్ ఘోష్
- గోవా గవర్నర్‌గా పుసపాటి అశోక్ గజపతి రాజు
- లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా

## వర్షాలు సమృద్ధిగా
# కురుస్తాయి..

### మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా..

- కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు
- పిల్లలను తల్లిదండ్రులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు..
- రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా.. గోరంతైనా తనకు దక్కడంలేదు
- రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని హెచ్చరిక
- మాతంగి స్వర్ణలత భవిష్యవాణి




## తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేసిన
# రాచకొండ పోలీసులు

- తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి, ఫర్నీచర్ ధ్వంసం
- గాలిలోకి కాల్పులు జరిపిన తీన్మార్ మల్లన్న గన్ మెన్
- ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





# అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం

- మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ రెడ్డిపల్లి చెరువు కట్టపై బోల్తా
- రాజంపేట నుంచి రైల్వేకోడూరుకు మార్కెట్‌కు వెళు తుండగా బోల్తా పడిన వైనం
- ప్రమాదం జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు
- లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించిన పోలీసులు
- క్షతగాత్రులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు




# ఇండోనేషియాలో భూకంపం

- తులాల్ నగరానికి 117 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం
- రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూకంపం
- సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడి



# కొత్త గవర్నర్లను నియమించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి గవర్నర్లను) నియమించారని రాష్ట్రపతి భవన్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రకటించింది. హర్యానా, గోవా, లడఖ్‌లకు గవర్నర్లు ఉన్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి బ్రిగేడియర్ (డాక్టర్) బిడి మిశ్రా (రిటైర్డ్) రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారు. అశోక్ గజపతిరాజు గతంలో 2014 నుండి 2018 వరకు మోడీ ఫస్ట్ కేబినెట్లో కేంద్ర మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే.

# ఇండోనేషియాలో భారీ భూకంపం

ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. తులాల్ నగరానికి 177 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతగా నమోదైంది. అయితే సునామీ వచ్చే అవకాశాలు లేవని వాతావరణ కేంద్రం వెల్లడించింది.పశ్చిమ ఇండోనేషియాలో ఈ మధ్యాహ్నం 12:49 గంటలకు ప్రకంపనలు వచ్చాయి. ఈ భూకంపం కారణంగా అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వారు వెల్లడించారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి.ఇండోనేసియాను నిత్యం భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు వెంటాడుతుంటాయి. 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపం కారణంగా ఒక్క ఇండోనేషియాలోనే 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రాంతం 'రింగ్ ఆఫ్ ఫైర్'గా పిలిచే అగ్నిపర్వతాల జోన్‌లో ఉంది.

# నేడు ఇంద్ర పార్కు దగ్గర జరగనున్న బీసీ ధర్నా వాల్ పోస్టర్ విడుదల



చౌటుప్పల్,జులై14 (నిజం చెపుతాం): ఈరోజు హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాను బిసి అన్ని రాజకీయ పార్టీ నాయకులు,కుల సంఘాల నాయకులు,తాజా మాజీ బీసీ ప్రజాప్రతినిదులు,వార్డు సభ్యులు,సింగల్ విండో డైరెక్టర్లు,సర్పంచులు,ఎంపిటీసీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు,జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు,ఎంపీలు విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని పైలాన్ పార్క్ వద్ద మహాధర్నకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వడం ఏ విధంగానూ చట్టబద్ధత కల్పించినట్లు కాదని, బీసీలను మోసం చేయడానికి ఇది మరో రూపం మాత్రమేనాన్నారు. పార్లమెంటు ద్వారా రాజ్యాంగ సవరణ చేయించి బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడమొక్కటే పరిష్కారమన్నారు.ఆ ప్రయత్నం చేయకుండా ఏమి చేసినప్పటికీ బీసీ లను మోసగించడం తప్ప మరేం కాదు.అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ డ్రామాలు పక్కనపెట్టి తమిళనాడు తరహాలో తక్షణమే అన్ని రాజకీయ పార్టీలతో కూడిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాజకీయంగా ఒత్తిడి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నాగయ్య,కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,చిన్నం బాలరాజు కురుమ,సిద్ధగోని శ్రీనివాస్,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గంగదేవి రమేష్ బాబు ముదిరాజ్,చెవగోని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో గౌడ సంఘం నాయకుల బైండోవర్..



శాలిగౌరారం జులై 14 ( నిజం చెపుతాం) సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రం లో నిర్మించే నూతన రేషన్ కార్డు లా పంపిణీ చేయడానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుకుంటారని..పెండింగ్ లో ఉన్న గీతకార్మికుల ఎక్స్ గ్రేషియో లు విడుదల చేయాలనీ, అదే విదంగా కాటమయ్య రక్ష కిట్టులు పంపిణి చేయాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం పిలుపు మేరకు రేవంత్ రెడ్డి సభలో నిరసన తెలపడానికి వెళ్తున్నారు అని శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు కుంభం నర్సింహా గౌడ్ మరియు గౌడ యువజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల సురేష్ గౌడ్ లను శాలిగౌరారం పోలీసులు ముందస్తు బైండొవర్ చేశారు

# వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి..

కడుపున పుట్టిన పిల్లలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.. కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి నోట అమ్మవారు పలికారు. అయితే, రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో వారు అది అనుభవిస్తారు, తాను అడ్డురానని స్పష్టం చేశారు. 'ఈసారి చాలా సంతోషంగా పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి కాకుండా నిత్యం కొలిచే వారికే నా ఆశీస్సులు ఉంటాయి' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవంతో సంతృప్తి చెందావా.. అని అర్చకులు ఆమెను ప్రశ్నించారు. అందుకు మాతంగి స్వర్ణలత సమాధానం చెబుతూ.. ప్రజలంతా డప్పుచప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ తనకు బోనాలు సమర్పించారని తెలిపారు. వచ్చిన ప్రతి బోనాన్ని తాను సంతోషంగా అందుకున్నానని పలికారు. కానీ, ఏటా ఉత్సవానికి ఏదో ఒక ఆటంకం కల్పిస్తున్నారని.. తనను ఎవరూ లెక్కచేయడం లేదని అమ్మవారు చెప్పారు. రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా.. గోరంతైనా తనకు దక్కడంలేదని, సక్రమంగా పూజలు జరిపించాలి బాలకా అంటూ అమ్మవారు ఆగ్రహించారు. తాను కన్నెర్ర జేస్తే... రక్తం కక్కుకుని చస్తారంటూ హెచ్చరించారు. అమ్మవారి ప్రశ్నలకు ఆలయ ప్రధానార్చకుడు సమాధానమిస్తూ.. ప్రత్యక్షంగా, పరోక్షంగా తాము దగ్గరుండి పూజలు చేయిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి ఎలాంటి లోటుపాట్లు, పొరపాట్లు జరగనివ్వబోమని అమ్మవారిని వేడుకున్నారు. దీంతో అమ్మవారు పూనిన మాతంగి స్వర్ణలత శాంతించారు.

# తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేసిన రాచకొండ పోలీసులు

ప్రముఖ జర్నలిస్ట్, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన తెలంగాణ జాగృతి కార్యకర్తలు నిన్న ఉదయం మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడికి దిగారు. కవిత చేస్తున్న బీసీ ఉద్యమాన్ని మల్లన్న తప్పుబడుతూ వ్యాఖ్యలు చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఫర్నీచర్, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఆందోళనకారులను అడ్డుకునేందుకు తీన్మార్ మల్లన్న గన్ మెన్ గాల్లోకి ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనలో జాగృతి కార్యకర్త సాయికి బుల్లెట్ గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నాయి.తొలుత తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు కవిత ప్రేరణతో తమపై దాడికి దిగారని, ఆస్తిని ధ్వంసం చేసి తనను హత్య చేసేందుకు యత్నించారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఐపీసీ 147, 148, 452, 307, 427, 506, 353 రెడ్ విత్ 149, 109 సెక్షన్లతో పాటు బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.మరోవైపు జాగృతి కార్యకర్త లింగమయ్య అలియాస్ అశోక్ యాదవ్ ఫిర్యాదు మేరకు తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు అయింది. మల్లన్న వ్యాఖ్యలపై ప్రశ్నించేందుకు క్యూన్యూస్ కార్యాలయం వద్దకు వెళ్లగా, మల్లన్న వర్గం తమపై దాడి చేసి కత్తులు, తుపాకులతో మహిళలను బెదిరించారని, మర్యాదకు భంగం కలిగించారని ఆరోపించారు. దీనిపై 354 బీ, 307, 506, 147, 148, ఆర్మ్స్ యాక్ట్ 25, 27 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

# అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం...


అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన సమయంలో లారీలో 18 మంది కూలీలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీలో చిక్కుకున్న 9 మందిని రక్షించి వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులంతా రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.ఈ రోడ్డు ప్రమాదంపై మంత్రి జనార్ధనరెడ్డి స్పందించారు. జిల్లా అధికారులకు ఫోన్ చేసి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతులంతా కూలీలు కావడం బాధాకరమని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు..

# వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం

బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు–, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు–కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు–కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్దాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు– జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# నల్లగొండ జిల్లాకు వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావుకు ఘన స్వాగతం పలికిన చౌటుప్పల్ బిజెపి నాయకులు

చౌటుప్పల్,జులై14(నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ మరియు రూరల్ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు రాష్ట్ర శాఖ అధ్యక్షులు అయిన సందర్భంగా తొలి పర్యటనలో భాగంగా నల్లగొండ జిల్లా కు వెళ్ళుచున్న సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మరియు రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ రాష్ట్ర అధ్యక్షులకు వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు గజమాలతో,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు మాట్లాడుతూ... కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన నేనున్నా అనే విధంగా హామీ ఇచ్చారు.తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు.భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణ యుగం తెస్తుంది అని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసింది.కావున తదుపరి తెలంగాణలో బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్





సర్కార్ ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సివెల్ల మహేందర్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్,దోనూరి వీరారెడ్డి,పాశం భాస్కర్,దూడల భిక్షం గౌడ్,రమణగోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు,శాగ చంద్రశేఖర్ రెడ్డి,రమనగోని దీపిక,ముత్యాల భూపాల్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,రిక్కల సుధాకర్ రెడ్డి,దిండు భాస్కర్, కాయితీ రమేష్,మునగాల తిరుపతిరెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,పబ్బు వంశీ,ఉబ్బు బిక్షపతి, కాసుల వెంకటేశం,కడారి పాండు,కదారి ఐలయ్య, సంస్థాన్ నారాయణపురం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్,మునుగోడు అధ్యక్షులు పెంబల్లా జానయ్య యాదవ్, గట్టుప్పల్ అధ్యక్షులు రావుల ఎల్లప్ప,యాస అశోక్ రెడ్డి,బుడ్డ సురేష్,గోశిక నీరజ,ఉష్కాగుల నాగరాజు, ఊడుగు విజయలక్ష్మి,పర్నే గాయత్రి,పోలోజు గాయత్రి,నూనె మాధవి, రేవల్లి స్వప్న,బర్మ నాగమణి, %శ్రీ%తోకల సాయి,పబ్బతి శేఖర్,వంగాల రమాకాంత్,జి.వేణు సీనియర్ నాయకులు,మున్సిపల్ మరియు రూరల్ వివిధ పదాధికారులు,బూత్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషన్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 14 (నిజం చెపుతాం) చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీల కి చెందిన రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్ఓసి రావడం తో జోనల్ కమిషనర్లు కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలి



జనగాం జిల్లా జూలై (నిజాం చెపుతా%శీ%):బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా మబ్బు ఉదయ్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నంబహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం గారు పాల్గొని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి,దేవరుప్పుల మండలానికి చెందిన మబ్బు ఉదయ్ గారిని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా, గాదెపాక దాసు గారిని జనగామ అసెంబ్లీ కార్యదర్శి గా నియమిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రానున్న రోజుల్లో బహుజన సమాజాన్ని నిర్మించే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ ల కోసం ఏ రాజకీయ పార్టీ లు కూడా పనిచేయవని,కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని పనిచేస్తుందని అన్నారు.తదనంతరం మబ్బు ఉదయ్ మాట్లాడుతూ భేహేంజి మాయావతి నాయకత్వంలో ప్రజలందరిని చైతన్యపరుస్తూ ఏకంచేసి కాన్షిరాం గారి ఆశయాల సాధనకై బహుజన రాజ్యాధికార స్థాపనకు సాయశక్తుల కృషి చేస్తానాని తెలియచేస్తూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి,జిల్లా ఇంచార్జ్,అధ్యక్షులకు,నియోజకవర్గ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్,జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య, నాయకులు తాండ్ర సిద్దులు, చిలుముల అర్జున్,గాదెపాక దాసు,మాచర్ల హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బింగి రాజయ్యకు ఘనంగా నివాళులర్పించిన బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జూలై 14 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు బింగి రాజయ్య సంవత్సరిక కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోకుండా జగన్ బాణాల నారాయణరెడ్డి మాస శేఖర్ కోళ్ల రవికుమార్ గౌడ్, రామాంజనేయులు,ముద్దం శ్రీనివాస్ యాదవ్, పార్నంది నర్సింగ్ రావు, రామచందర్, బాలకృష్ణ గౌడ్, గణేష్ ,బాలు, శ్యామ్, బంటి గౌడ్, బిరపగడ్డ బాలు, వరుణ్, మొదలగువారు పాల్గొన్నారు.



# నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన



అంబర్పేట్: జూలై 14( నిజం చెపుతాం) ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్పొరేటర్ మరియు స్థానిక బస్తీ ప్రజలతో కలిసి పటేల్ నగర్ బిలాల్ మజీద్ బస్తీ లలో పర్యటించడం జరిగింది ఎమ్మెల్యే కార్పొరేటర్ మరియు స్థానిక బస్తి ప్రజలతో కలిసి బిలాల్ మజీద్ లైన్,ఆరిఫ్ గల్లి,పటేల్ నగర్ లో పర్యటించి స్థానికంగా ఉన్న మంచినీటి సమస్య మరియు వీధి దీపాల సమస్యని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణం సమస్యలని పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏ ఇ ప్రదీప్ కుమార్,ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీనివాస్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,విద్యుత్ సిబ్బంది సాయి,బిఆర్ఎస్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హుజూర్ నగర్ బిజెపి శ్రేణులు



హుజూర్ నగర్ జులై 14 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ నారపరాజు రామచందర్ రావు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటగా తన స్వంత జిల్లా అయిన సూర్యాపేట కు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి భారతీయ జనతా పార్టీ లిహుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కార్యకర్తలు, నాయకులు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచందర్ రావు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రజా సమస్యలపై పోరాటానికి నడుం కట్టి మొదటగా తన స్వంత జిల్లా మరియు తన స్వంత గ్రామం నుంచే శ్రీకారం చుడతా ఆ అని ప్రకటించి నేడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి మరియు కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇదే భారతీయ జనతా పార్టీ స్వభావం అని పార్టీ లో నాయకులు ఏ స్థాయికి ఎదిగిన తన మూలాలను మరవరు అని ప్రకటించారు. ఈ సమావేశానికి పట్టణం నుంచి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ తో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, పట్టణ ఉపాధ్యక్షుడు కొల్లోజు నాగేంద్ర చారిమేళ్ళచెరువు లక్ష్మణకంటు నాగరాజు జనార్దన్ రెడ్డిమురళి అరవింద్ సింగ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల జులై 14 (నిజం చెపుతాం) పార్లమెంటు సభ్యుడు మల్లు రవికి మర్యాదపూర్వక శుభాకాంక్షలు శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి , నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాద్మి శివకుమార్ బంగ్లా రవి తదితరులు పాల్గొన్నారు



## అందుగుల కుటుంబ వారసులం అంటూ

# ఆ భూములపై తిరకాసు

- అసలు ఆ భూములకు అందుగుల కుటుంబానికి సంబంధం ఏమిటి...?
- అందుగుల కుటుంబానికి ఈ మండలంలో భూములెలా..
- అందుగుల కుటుంబం అంటూ చెప్పుకునే వారికి ఆధారాలు ఏమిటి?...
- అందుగుల కుటుంబానికి సంబంధించిన ఆధారాలుంటే ఆ భూమి వారి పేరు మీద బదలాయింపు ఎందుకు జరగలేదు..
- బోగస్ అందుగుల కుటుంబంపై గ్రామస్తుల విమర్శలు...
- మధ్యవర్తుల సహకారంతో రెచ్చిపోతున్న అందుగుల కుటుంబ వారసులు..
- అందుగుల కుటుంబానికి ఆ భూమిపై ఎలాంటి ఆధారాలు లేకున్నా పోలీసుల సహకరింపు ఎలా?
- సివిల్ తగాదాలలో పోలీసుల జోక్యం ఎందుకు?



మాడ్గుల జూలై 14(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ రెవెన్యూ శివారులో ఉన్న దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామంలో వందల ఎకరాల ఇనాం పట్టాల కు సంబంధించిన వ్యవసాయ పొలం అప్పటి రెవెన్యూ అధికారుల తప్పిదంతో అందుగుల కుటుంబ వారసుల పేరుమీద రెవెన్యూ రికార్డులో నమోదయి ఉండగా దిల్ వార్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన కొంత మంది పేద రైతులు ఆ భూములను వందల యేండ్ల నుండి సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నామని రైతులు బావాజీ మంగయ్య, బావాజీ నరసింహ, బావాజీ బుచ్చయ్య లు చెప్పారు.ఈ పొలాలపై గత ఐదు సంవత్సరాల నుండి ఈ పొలాల వారసులం మేమే అంటూ చెప్పుకుంటూ పేద రైతుల పొట్ట కొట్టి ఆ భూములను కాజేయడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారని రైతులు వాపోయారు.ఆ భూములు మావే అని చెప్పుకునే అందుగుల వారసులకు వారి పేరు మీద ఎందుకు పట్టాలు చేయించుకోలేదో వారు సాగు చేస్తున్న రైతుల ముందుకు వచ్చి చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అందుగుల కుటుంబ వారసులమంటూ చెప్పుకునే వారు గ్రామంలో కొంతమంది మధ్యవర్తులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా లాబీయింగ్ కు పాల్పడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై పోలీసులు జోక్యం చేసుకొని రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ అందుగుల కుటుంబ వారసులమని చెప్పుకునే వారికి సహకరిస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై రెవెన్యూ అధికారులు చొరవ చూపి వందల యేండ్లు గా సాగు చేస్తున్న బీద రైతులకు పట్టాలు చేయాలని వారు ప్రాధేయ పడుతున్నారు.

# మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ గారికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతీ పత్రం





**- మేడిపల్లి సర్వే. నెం- 48 భగత్ సింగ్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి**

**- బోడుప్పల్ రాచెరువు నాలాను రక్షించండి: - సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 14 ( నిజం చెపుతాం ) మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేడిపల్లి సర్వేనెంబర్ 48, లో గత 20 సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం జరిగినది. గత 10 సంవత్సరాల నుంచి ఈ కాలనీలో కరెంట్ కనెక్షన్ మరియు వాటర్ కనెక్షను ఇతర మౌలిక వసతుల్లో కల్పించడం జరిగినది. ఇప్పుడు కొంతమంది ఈ భూమిపై మాకు సంబంధించిందని కొందరు వ్యక్తులు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారిపై కరెంట్ కనెక్షన్లు రద్దు చేయాలని నీటి సరఫరా నిలిపేయాలని అధికారులకు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ పేద ప్రజల నివసిస్తున్న వారికి ఎలాంటి ఆవంతరాలు జరగకుండా మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది బోడుప్పల్ రా చెరువు నాలాని కబ్జా గురి అవుతుంది ఇందిరమ్మ ఇంటి పథకం కింద మంజూరు అయిన ఇంటిని నాలాని కబ్జా చేసుకుంటూ నిర్మిస్తున్న ఈ నిర్మాణాన్ని నిలిపివేయాలని నాలాను ఈ కబ్జా నుంచి రక్షించాలని జంట కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, కె ప్రమీల, మహాలక్ష్మి, బాపిరాజు, జి నాగరాజు, భూతం ఐలయ్య, ఇస్తారి, సోమరాజు, అండాలు, రాజమ్మ, మహిపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టుల ఐక్య వేదిక నూతన కమిటీ ఎన్నిక




తొర్రూరు జూలై14(నిజం చెప్పుతాం) మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన దళిత జర్నలిస్టు ఐక్యవేదిక సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ అధ్యక్షులు పస్తం సైదులు ఆధ్వర్యంలో 13 మందితో దళిత జర్నలిస్టుల నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం గౌరవ అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని దళిత జర్నలిస్టుల సమస్యలపై అనునిత్యం పోరాడుతూ దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తూ, పరిష్కారం కానీ దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాటాలు నిర్వహించాలని రానున్న రోజుల్లో దళిత జర్నలిస్టులు లకు అక్రిడేషన్ కమిటీలో అక్రిడేషన్ మరియు డబల్ బెడ్రూంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ప్రకటించారు మండల అధ్యక్షులుగా వేర్పుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా బందు మహేందర్, కోశాధికారిగా పస్తం సాంబ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంద్ శ్రీధర్, వెల్తురు పూర్ణచందర్, జిలకర రాజు, పంతం సురేందర్, రాయిశెట్టి ఉపేందర్, రామ్మూర్తి , చెడిపోక పోల్ రాజు , మంగళపల్లి నాగరాజు , వేలుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 17న,జాబ్ మేళా నిర్వహణ...




రామగుండం జులై 14, (నిజం న్యూస్) జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావుజల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్టు లో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 17న,గురువారం రోజున, రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్టు హైదరాబాద్ సంస్థలో 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు,5 మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని,పోస్టులకు 10వ తరగతి,ఇంటర్ డిగ్రీ ఎంబీఏ ఆ పై చదివి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు18-35 లోపు, ఉండాలని,ఏటి పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జూలై 17న,ఉదయం 11గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8121262441, 9866019365, 8985336947 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# వారాహి కిట్టి బృందం ఆధ్వర్యంలో ఆషాడమాసం గోరింటాకు వేడుకలు

జడ్చర్ల జులై 14 ( నిజం చెపుతాం ) ఆషాడ మాసం పురస్కరించుకొని మైదాకు ప్రకృతిలో ఆరోగ్యమే మహాభాగ్యం మైదాకు ఆకుతో అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు మైదాకుతో చేతులకు అలంకరించుకున్నారు అలంకరణతో మైదాకు ని పెట్టుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని చెబుతున్నారు మైదాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలను తగ్గించుకోవడం ఫంగస్ ఇన్ఫెక్షన్ లను తొలగించడం లో సహాయపడుతుంది అంతేకాకుండా ఆషాడమాసంలో మహిళలు ఈ సాంప్రదాయాన్ని పాటించడం ఆనందం మహిళలు అందరూ పంచుకున్నారు వారాహి కిట్టీ బృందం సభ్యులు కొత్త అరుణ రెడ్డి ,లక్ష్మి శిరీష ,కవిత ,విజయ ,అరుణ ,స్వప్న ,చంద్రకళ ,రాజేశ్వరి, హిమబిందు, నర్మద ,మౌనిక ,ప్రణీత, సువర్ణ ,లక్ష్మి ,లావణ్య ,చైతన్య ,రమాదేవి ,కాలనీవాసులు పాల్గొన్నారు





# ఆవుల చంద్రయ్య భౌతికాయాన్ని సందర్శించిన,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

రామగుండం జూలై 14, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలోని,పురాతనంలో వెలిసి నటువంటి సమ్మక్క-సారలమ్మ తల్లి జాతర యొక్క గొప్పతనాన్ని పెద్దపల్లి జిల్లాలో నలుమూలల తెలిపి,గోలివాడ సమ్మక్క-సారక్క జాతరను తెలంగాణలో ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాలో గోలివాడ గ్రామం గోదావరి నది తీరాన వెలిసి,అతిపెద్ద జాతరగా ప్రఖ్యాతి చెందడంలో..ఒక్క ముఖ్యులు.జాతర నిర్వహణలో గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే విధంగా,భక్తులు గోలివాడ గ్రామంలో వెలిసి నటువంటి అమ్మవార్ల ప్రాముఖ్యతను, మహిమలను జాతర సమయంలో భక్తులకు తెలియ పర్చడంలో..వారి కర్తవ్యం నిర్వహించి, సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే విధంగా భక్తులకు అనేక సౌకర్యాలు అందించి,గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర అంటేనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గొప్ప జాతరగా.. గుర్తొచ్చే విధంగా,వారి కమిటీ సభ్యులతో వారి గ్రామ ప్రజలతో కలిసి,కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తి ,ఆవుల చంద్రయ్య యాదవ్ అనారోగ్య కారణంతో మరణించడం అనేది మన పెద్దపల్లి



జిల్లా పరంగా,రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామ ప్రజలకు బాధాకర మైన విషయమని,తాను లేని లోటు మేము భరించుకోలేని విషయమని,గోలివాడ ప్రజలు తెలుపుతున్నట్టు.. ప్రజలు వారి అభిప్రాయాలను తెలిపారని,టిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,నివాళులు అర్పించారు.

# సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ కేంద్ర నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయండి.

తొర్రూర్ జులై 14 (నిజం చెపుతాం)సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.), అఖిల భారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కేఎస్) జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని చంద్రశేఖర్ అన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక తొర్రూరు మండల కేంద్రంలోవాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ మాట్లాడుతూఈ నెల 16 న ఇల్లందులో రాయల చంద్రశేఖర్, చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) గండి యాదన్నాల స్మారక స్థూపావిష్కరణ, ప్రదర్శన, వర్ధంతి సభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న కుటుంబం విప్లవ కమ్యూనిస్టుఉద్యమ నేపథ్యం తో విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలకు ప్రభావితుడయ్యాడని, నగ్జల్బరీ, శ్రీకాకుళ పోరాటాల వెల్లువ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట విప్లవోద్యమంలో పనిచేశాడని, ఇంటర్ చదువుతున్నప్పుడే పిడిఎస్ యు లో పని చేశాడని, కళాశాల విద్యార్థి సంఘం జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడని తెలిపారు.ఎమర్జెన్సీ విధించడంతో అజ్ఞాతంలోకి



వెళ్ళి పశ్చిమ గోదావరి, అశ్వాపురం, మణుగూరు ప్రాంతంలో పనిచేశాడని,ఎమర్జెన్సీ తదనంతరం రైతు కూలీ సంఘం నాయకునిగా, పార్టీ లీగల్ నాయకునిగా పనిచేశారని,ఇల్లందు, వరంగల్ ప్రాంత ఉద్యమంలో ఎక్కువ కాలం ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పాటు తర్వాత దేశవ్యాప్త ప్రచార ఉద్యమం లో పాల్గొన్నాడని, ఢిల్లీని చుట్టుముట్టిన రైతాంగ ఉద్యమం లో నెలల తరబడి పాల్గొని చురుకైన పాత్ర పోషించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,నరేష్,మురళి,సుధాకర్ , రవి తదితరులు పాల్గొన్నారు.

# అది కాలేశ్వరం కాదు.. కూలేశ్వరం..కాంగ్రెస్ నాయకులు

రామగుండం జూలై 14, (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది కాలేశ్వరం కాదు,కూలేశ్వరమని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఒక దొంగ అని,కూలిపోయే కాలేశ్వరాన్ని పట్టుకొని మూడు రోజులలో నీళ్లు నింపుతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో..కాంగ్రెస్ నాయకులనాయకులు కాల్వ లింగస్వామి,బొంతల రాజేష్,మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ తో పాటు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని మాట్లాడారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- గ్రీవెన్స్ లో దరఖాస్తులు సమర్పించిన ప్రజల యొక్క వినతులను అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు.**

మహబూబాబాద్, జులై,14,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ )సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ప్రజలనుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పొందిన ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోక పోవడం వలన తన పేరు మీద ఉన్న వేరే స్థలంలో అట్టి సాంక్షన్ ఇప్పించగలరని కోరారు. గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి దూర ప్రాంతాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున, అట్టి విద్యార్థుల కోసం సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు.బయ్యారం మండలం కోతగూడెం గ్రామానికి చెందిన బానోత్ రాములు తనకు బ్యాంకు వారు రుణమాఫీ చేయలేదని, అదే విధంగా బ్యాంకు లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగా పై అధికారుల నుండి లెటర్ కావాలని అడుగుతున్నారని, దయచేసి బ్యాంకు వారికి లెటర్ ఇప్పించి లోను ఇప్పించగలరని కోరారు.గూడూరు మండలం సీతానాగారం గ్రామం భూక్య ధర్మ తండాకు చెందిన దారావత్ రాజీ భర్త తేజ్యా తన భర్త ఆక్సిడెంట్ లో చనిపోయాడని, రేషన్ కార్డులో నా పేరు వేరే వారి కార్డుపై తప్పుగా చేర్చినందున ఇందిరమ్మ ఇల్లు



సాంక్షన్ కాలేదని, దయతో తనకు రేషన్ కార్డులోని తప్పును సరిచేసి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ జంపాల చక్రధర్, ప్రెస్ రిజిస్ట్రేషన్, ఆర్.ఎన్.ఐ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వార్తలు రాస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పత్రికలపై చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి (189) దరఖాస్తులను సంబందిత శాఖ అధికారులకు చర్యలకై ఆదేశించారు ఈ ప్రజావాణిలో జెడ్.పి.సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు, ఇంచార్జి సి.పి.ఓ అశోక్, ఏ.డి.సర్వే ల్యా%శీ%డ్ నరసింహ మూర్తి, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డి.డి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ఎల్.డి.ఎం యాదగిరి, డి.ఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, ఇంచార్జి డి.డబ్ల్యూఓ శిరీష, ఎంప్లాయి మెంట్ అధికారి రజిత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, డి.పి.ఓ హరిప్రసాద్,డి.హెచ్.ఓ మరియన్న, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, పెన్షన్ అధికారి శంకర్, కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, వివిధ మండలాల తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపేది..

రామగుండం జూలై 14, (నిజం న్యూస్) ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్న..యదేచ్ఛగా రోజు రోజుకు పెరిగిపోతున్న ప్లాస్టిక్ వినియోగం ఏమాత్రం పట్టింపు లేకుండా నిద్ర అవస్థలో అధికారులు..ఈదునూరి నర్సింగ్బిఆర్ఎస్ డి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనీ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఎక్కడ ఎటు చూసినా ప్రతి వ్యాపార వాణిజ్య వర్తక కిరాణా దుకాణాలు, కూరగాయల మార్కెట్, మార్కెట్ యార్డ్, మటన్,చికెన్,ఫిష్,దుకాణ సముదాయాలలో నిత్యం ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, కవర్ల వినియోగం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నది. ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం నామ మాత్రంగా దుకాణాలు, గోదాములలో తనిఖీలు నిర్వహించి చిన్న చిన్న ఫైన్ లు వేసి,చేతులు దులుపుకుంటున్నారు. అధికారుల అలసత్వం వలన వ్యాపారస్తులలో ఎలాంటి భయము, మార్పు లేకుండా మళ్లీ ఏదేచ్ఛగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ప్లాస్టిక్ తో చేసిన ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ముఖ్యంగా పట్టణాలలో వాడి పడేసిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వ్యర్థాల వలన పశువులకు సరైన ఆహారం లేక ప్లాస్టిక్ వ్యర్థాలను తిని ప్రతి ఏటా వందల సంఖ్యలో పశువులు మరణిస్తున్నాయి.జులై 1 2022



సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆదేశాలు అమలులో ఉంటాయని చెప్పినప్పటికీ కూడా ప్లాస్టిక్ నిషేధం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు.మానవాళిని కబలిస్తున్న ప్లాస్టిక్ భూతంచిన్నపిల్లల నుండి మొదలుకొని పెద్దల వరకు నిత్యం రోజువారిగా ప్లాస్టిక్ తో తయారుచేసిన వస్తువులను ఉపయోగించడం వలన తీసుకునే ఆహార పదార్థాలలో చిన్నచిన్న సూక్ష్మమైన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలోకి వెళ్ళడం వలన క్యాన్సర్ గా మారి, వందల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ప్లాస్టిక్ తో చేసిన ఉత్పత్తులను ఉపయోగించి వాటిని చెత్త రూపంలో వేసి కాల్చడం వలన పొగ రూపంలో వచ్చే గాలిని పీల్చడం వల్ల అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తున్నది.ఇది మానవాళికే పెను ప్రమాదం.ప్లాస్టిక్ నిషేధం ను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు పర్యావరణానికి హాని లేకుండా పేపర్,క్లాత్ క్యారీ బ్యాగులను ఉపయోగించే విధంగా పిల్లల నుండి మొదలుకొని పెద్దల వరకు ప్రజలలో మరియు ప్రతి పాఠశాలలో కళాశాలలో ప్లాస్టిక్ నిషేధం పై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,ఈదునూరి నర్సింగ్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

# గ్రామ అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధాన ఆధారం

**%-% వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 14(నిజం న్యూస్)పాపయ్యపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాపయ్యపేట గ్రామం మరియు అమ్రుతండాకు చెందిన పలువురు యువకులు బీజేపీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కోరే మల్లేశం, మెర్గు స్వామి, మెర్గు రాములు, మెర్గు నవీన్, లావుద్యా రమేష్, తేజావత్ సురేష్, బోడ కృష్ణ, బోడ లక్ష్మణ్, బోడ సాగర్, బోడ వెంకన్న, బోడ శ్రీను తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ %-% “ఇపుడు పల్లెలు పరిశుభ్రంగా ఉండటం, గ్రామాల్లో వసతి సౌకర్యాలు పెరగడం అన్నీ కేంద్ర ప్రభుత్వ నిధుల వల్లే సాధ్యమయ్యాయి” అని అన్నారు. రేషన్ బియ్యం పంపిణీ, తక్కువ ధరలకు యూరియా సరఫరా, రైతులకు పెట్టుబడి మద్దతుగా నిధుల విడుదల, శ్మశాన వాటికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, వీధి దీపాల ఏర్పాటుతో పాటు %ూవీ+ూ, చీ=జు+ూ% వంటి కేంద్ర పథకాల ద్వారా అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామరప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, %దీజేవీ% జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, మండల కార్యదర్శి కొండ్లే లక్ష్మీ నారాయణ, బూత్ అధ్యక్షుడు మారాటి ఉప్పలయ్య, మెర్గు యాకయ్య, కోటగిరి నారాయణ, సర్దార్ లాల్, పాల్తీయ శశీందర్, కాటి హరీష్, పడిదం హరికృష్ణ, సంతోష్, వెంకన్న, నరేష్, శ్రీనాథ్, భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇక్కట్లు

**- పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలు తొలగించాలి**
**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ గారికి , మరియు జడ్పీ సీఈఓ గారికి సిపిఐ బృందం మరియు లబ్ధిదారులతో కలిసి వినతి**



మహబూబాబాద్,జులై,14, టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్(నిజాం న్యూస్ )నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మరియు ఇందిరమ్మ లబ్ధిదారుల తో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో గారికి ఇందిరమ్మ ఇండ్లసమస్యలపై వినతి పత్రం అందించి సమస్యలను అడిషనల్ కలెక్టర్ గారికి వివరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కోసం అనివార్యమైన నిబంధనలను తొలగించాలని సాంకేతిక సమస్యలతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని వారి సమస్యలను నివృత్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు ముఖ్యంగా గత 10 ఏండ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలందరికీ 58 జీవో కింద ఇంటి పట్టాలు ఇస్తామని అర్జీలు స్వీకరించి పదివేల మంది మహబూబాబాద్ పట్టణంలో అప్లై చేసుకుంటే కేవలం ఒకసారి 650 మందికి మరొకసారి 625 మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎన్నో ఏళ్లుగా రేకులు వేసుకొని బెంగళూరు పెంకతో ఇల్లు నిర్మించుకొని ఇబ్బందులు పడుతూ నివాసముంటున్న పేద ప్రజలకు పట్టాలు లేవు అనే సాకుతో ఇందిరమ్మ ఇల్లు అధికారులు మంజూరి చేయడం లేదన్నారు మహబూబాబాద్ పట్టణంలో అన్ని వార్డులలో అర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన అనేక కోరీలతో ఇక్కట్లు పడుతున్నారన్నారు 2004- 2009 కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారందరికీ నాడు ఇల్లు మంజూరి అయ్యాయని ఆపద్ధతిని నూతనంగా వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు, ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలు ఎన్నో ఏళు ్లగా ఇంటి పన్ను వాటర్ బిల్స్ కరెంట్ బిల్స్ కడుతున్నారని వీరందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు 67 గజాలలో మాత్రమే ఇంటి నిర్మాణం చేయాలని అధికారులు ఇలాంటి ప్రతిపాదనలను సడలించాలన్నారు 22వ వార్డులో దాన వీరన్న వద్దిచరన్ లబ్ధిదారులు ముగ్గుపోసుకున్నా కూడా ఒకరి అడ్రస్ మీద ఒకరి అడ్రస్ ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు వద్దిచరణ్,దార వీరన్న సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు

## బయ్యారం మండలం మొట్లగూడెం ప్రభుత్వ పాఠశాలకు డైస్ కోడ్ ఇవ్వాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, సహాయ కార్యదర్శి మేక వెంకటేష్**

మహబూబాబాద్,జులై,14, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంమొట్లగూడెం ప్రభుత్వ పాఠశాలకు డైస కోడ్ ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది మీ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన మొక్కగూడెం ప్రభుత్వ పాఠశాల 2003 వారికు ఐటీడీఏ పరిధిలో నడిచింది. కొన్ని కారణాలవల్ల అనంతరం మండల పరిషత్ లోకి రావడం జరిగింది తర్వాత కొన్ని రోజులు పాఠశాల మంచిగానే సాగింది పాఠశాలలో పిల్లలు లేరైన సాగు తోటి 2003లో పాఠశాలలో మూసి వేయడం జరిగింది. తద్వారా ఆ ప్రాంతం గిరిజన విద్యార్థి బిడ్డలంతా పాఠశాల మూతపడడంతోది వారి విద్యా





మధ్యలోనే ఆగిపోయింది. వారంతా వారి అమ్మానాన్నలతోటి పొలం పనులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఆర్థిక సోమత లేకపోవడంతో విద్యార్థులు చిన్నతనంలోనే పనులకు అలవాటు కావడం జరిగింది. ఇటీవల కాలంలో కొంతమంది ఉపాధ్యాయుల సహకారంతోటి ఆ ప్రాంతం లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు అందరితో మాట్లాడి పాఠశాలలను తెరిపిస్తాం మీ పిల్లలని పాఠశాలలకు పంపనని చెప్పి స్థానిక ఎంఈఓ గారి సహకారంతో మాట్లాడి పాఠశాలను ఓపెన్ చేయడం జరిగింది పేరుకే పాఠశాలగా ఉంటుంది ఇప్పుడు. డైస్కోడు లేకపోవడంతో విద్యార్థులకు రావాల్సినటువంటి యూనిఫాం మధ్యాహ్న భోజనం పాఠ్యపుస్తకాలు అందడం లేదు. కావున జిల్లా కలెక్టర్ గారు స్పందించి వెంటనే పాఠశాలకు డైస్కోడ్ ఇవ్వాలని చెప్పేసి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ సాయికుమార్, బానోత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న గూడూర్

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి**

గూడూరు ప్రతినిధి జులై 14 నిజం చెబుతాం గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం చుట్టారు బలరాం నాయక్ ఆశీస్సులతో గూడూరు మండలం అభివృద్ధి లో దూసుకుపోతున్న గూడూరు బస్టాండ్ పునరుద్ధరణ కొరకు 75 లక్షల రూపాయలు సాంక్షన్ గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో 30 పడకల నుండి 50 పడకలుగా అప్ గ్రేడ్ చేయడానికి 80 లక్షల రూపాయలు సాంక్షన్ గూడూరు అటవీశాఖ కార్యాలయం నుండి బ్రాహ్మణ పల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2.60 కోట్ల రూ.లతో నిధులు కేటాయించింది గూడూరు మండలం వెంగంపేట నుండి మారంగి బోడు తండ కు వెంగంపేట నుండి కోమటిపల్లి తండాకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.60 కోట్ల రూ.లతో లైన్ తండా నుండి వయా కొమ్ములవంచ సీతా నాగారం భూపతి పేట వెంగంపేట లైన్ తండా కోపులతండ మీదిగా బిటి రోడ్డు లింక్ రోడ్డు పునరుద్ధరణ కొరకు 7.00 కోట్ల నిధులు కేటాయించినందున గూడూరు మండలం తరపునుండి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్న గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామిఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి కన్నబోయిన



వెంకన్న గుండె కిషన్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు భూపతి పేట మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ కుమార్ యాదవ్ చిన్నల్లాపూర్ మాజీ సర్పంచ్ ధరంసోత్ బాలు నాయక్ గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మండల నాయకులు పెద్ద కాసుల కుమారస్వామి నూనా వత్ శీను యువ నాయకులు మూడు మహేష్ బండారి యుగంధర్ బోడ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రివైజ్డు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ లు తొందరగా ఇచ్చేందుకు డిప్యూటేషన్ పై విద్యావంతులైన ఉద్యోగులను సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ కు పంపాలి



రామగుండం జులై 14, (నిజం న్యూస్) సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ విజ్ఞప్తి.సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు త్వరగా పెండింగ్ రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు జారీ చేసేందుకు గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ కార్యాలయంలో డిప్యుటేషన్ పై విద్యావంతులైన సింగరేణి ఉద్యోగులను పంపించేందుకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. గోదావరి ఖని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కు పెండింగ్ లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాఫీలు ఇవ్వాలని లేఖ వ్రాయడం జరిగిందని, సమాధానంగా సీఎంపిఎఫ్ గోదావరిఖని కార్యాలయంలో 80 మంది సిబ్బంది అవసరం ఉంటే కేవలం 24 మంది సిబ్బంది ఉండటం వలన పనులలో జాప్యం జరుగుతోందని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరీ తెలిపారని ఆయన పేర్కొన్నారు. సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ లో తగినంత ఉద్యోగులు లేనందున సింగరేణి విశ్రాంత ఉ ద్యోగులకు సంబంధించిన పెన్షన్, రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్,వితంతువు పెన్షన్,వేజ్ బోర్డ్ ఏరియర్స్ చెల్లింపులో జాప్యం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా వితంతువు పెన్షన్ కొరకై సవరించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్ లేక పోవడంతో పాత పద్ధతి లో గని/డిపార్ట్మెంట్ కార్యాలయాల చుట్టూ సుదూర ప్రాంతాలనుండి వస్తున్న బాధితులు తిరగాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కనుక సింగరేణి యాజమాన్యం విశ్రాంత ఉద్యోగుల ఇబ్బందులను తొలగించేందుకు వెంటనే విద్యావంతులైన ఉద్యోగులను తాత్కాలికంగా డిప్యుటేషన్ పై సీఎంపిఎఫ్ గోదావరి ఖని కార్యాలయంలో నియంమించడం వలన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు నివారించవచ్చని ఆయన తెలిపారు,అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సింగరేణి యాజమాన్యం కు ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

## రైతులు అధైర్య పడకండి - యూరియా పూర్తిగా అందుబాటులోనే ఉంది

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 14(నిజం న్యూస్)రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదు. యూరియా ఎరువులు తగినన్ని మోతాదులో అందుబాటులో ఉన్నాయి. యూరియా గురించి తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను భ్రాంతిలో పడేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పచ్చి రాజకీయాలకు పాల్పడుతున్నారు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘాటుగా స్పందించారు.కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడారు. కొత్తగూడ మరియు గంగారం ఉమ్మడి మండలాలలో ఉన్న ఏకైక సహకార సొసైటీ కార్యాలయం (పొగుళ్లపల్లి) ద్వారా ప్రతి రోజూ సరిపడా యూరియా సరఫరా జరుగుతోందని వారు స్పష్టం చేశారు.రైతుల హక్కులకు అడ్డంకులు లేకుండా చర్యలు:తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డా. అనసూయ సీతక్క నేతృత్వంలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇదంతా జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి విమర్శించారు.“ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యూరియా ఇప్పుడే ఎక్కువగా అందుబాటులో ఉంది. కానీ, కొంతమంది నాయకుల దుష్ప్రచారానికి గురై రైతులు ముందుగా యూరియా నిల్వ చేసేందుకు అధిక సంఖ్యలో క్యూ లైన్‌లో నిలుస్తున్నారు. ఇది కేవలం అపోహ మాత్రమే” అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి చెప్పారు.వెళుతున్న ప్రతీ సమాచారాన్ని అధికారులకు చేరవేస్తున్నాప్రభుత్వ దిగుమతులుగా యూరియా సరఫరా కొనసాగుతుందనీ, ఎలాంటి లోటు లేదనీ పేర్కొంటూ, కేంద్ర రాష్ట్ర అధికారులతో మంత్రి సీతక్క ప్రత్యేక చర్చలు జరిపారని తెలిపారు. అగ్రికల్చరల్ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల ప్రకారం, అధిక మోతాదుల్లో ఎరువులను వాడకూడదని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వజ్జ సారయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులులావణ్యవెంకన్న, భానోత్విజయరూప్సింగ్, పులుసంపుష్పలతశ్రీనివాస్,



కాడబోయినజంపయ్య, ఇర్పరాజేశ్వర్, గుమ్మడిసమ్మయ్య, బోయినెనిప్రశాంత్‌రెడ్డి, నోముల‌ప్రశాంత్‌యాదవ్, వల్లపురంజిత్, వేలుదండివేణు, బోడఈరియానాయక్, రాజంసాంబయ్య, కాయితోజుపేంద్రచారి, మెకానికృష్ణ, సిద్ధబోయినలక్ష్మీనారాయణ, బానోత్‌ఈరియా, బూర్కాలక్ష్మయ్య(కిష్టాపూర్‌గ్రామకమిటీఅధ్యక్షులునే ఉంది

## పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి బుక్స్ లు పలకల బహుకరణ



గూడూరు ప్రతినిధి జులై 14 నిజం చెబుతాం గూడూరు మండలం లోని చిన్న ఎల్లాపూర్ పాఠశాల జిపిఎస్ %ఔ% పాఠశాలలోనీ ప్రధానోపాధ్యాయులు గుగులోతు నరసింహ టీచర్ పులుసం పాపారావు ఈసం వినోద పాఠశాలను నడుపుతున్న విధానం చూసి పూర్వ విద్యార్థి డాక్టర్ యాకూబ్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పలకలు మరియు తెలుగు ఇంగ్లీష్ చూసి వ్రాత ప్రింటెడ్ బుక్కులను బహుకరించారు బుక్కులు బహుకరించిన డాక్టర్ యాకుబ్ నీ హెచ్ ఏం నరసింహ నాయక్ అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ధర్మసత్ బాలు నాయక్ గుగులోతు వెంకటరామ్ నాయక్ బాలునాయక్ ఆవుల కుమారస్వామి రవి కుమారస్వామి లక్కం యాకయ్య వడ్లకొండ యాకయ్య గుగులోతు సురేష్ ధరమ్ సోత్ సతీష్ సంతోష్ పాల్గొన్నారు

## పలు ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ...

మహబూబాబాద్ , జూలై.14, టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్ (నిజాం న్యూస్) సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ తొర్రూర్ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుప్రీత, గణేశ్ డయాగ్నొస్టిక్ సెంటర్, నిర్మల హాస్పిటల్, పద్మావతి హాస్పిటల్ మొదలగు ఆసుపత్రులను తనిఖీ చేసి రికార్డు ల నిర్వహణ సరిగా లేని ఆసుపత్రుల పైన అసహనం వ్యక్తం చేస్తూ అట్టి ఆసుపత్రులకు నోటీసులు జారీ చేస్తామని ఆగ్రహం వెలిబుచ్చారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యావసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచేయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్‌డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో సూచికల బోర్డు లను ఏర్పాటు చేయాలని, పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్ చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు మరిపెడ బంగ్లాలోని మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అసహనం వ్యక్తం చేస్తూ మంద వెంకన్న నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కేవలము ప్రథమ చికిత్స ను మాత్రమే చేయాలని, యాంటీ బయాటిక్ ఇంజెక్షన్లు, మాత్రలు ఇవ్వరాదని, ఐ వి ఫ్లూయిడ్స్ పెట్టరాదని, పేరు ముందు డాక్టర్ అని



రాసుకో రాదని, అర్హత కి మించి వైద్యం చేయరాదని హెచ్చరికలు జారీ చేశారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ సిహెచ్ఓ విధ్యాసాగర్ డిప్యూటీ పారామేడికల్ ఆధికారి వనాకర్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ర్యాలీ నిర్వహించిన గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు






నర్సంపేట మండల రిపోర్టర్ జులై 14(నిజం న్యూస్) నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు "మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి" అనే నినాదంతో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు చౌరస్తా వరకు భారీ గ్రీన్ ర్యాలీని నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు గారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నివారించే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం పెరిగి భవిష్యత్తులో మనం పీల్చే గాలిని కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లు నాటడం ఒకటే సరైన మార్గమని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ పుట్టినరోజున తప్పకుండా ఒక మొక్కను నాటి దానిని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్, పూర్ణచందర్, రాజు, రాధా, వీరన్న,అజయ్, మహేష్,సోనీ, శంకర్, మహేందర్, హుస్సేన్, కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (నిజం చెపుతాం) ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు. మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే



మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం తాండ్రా.జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు, మల్బరీ ఆకుల సాగుకు షెడ్ నిర్మాణానికి సిల్క్ సమగ్ర-2 పథకం కింద రూ.4.50 లక్షల వ్యయంతో, తొలి విడతగా రూ.93,775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు వినూత్నంగా ఆలోచించి కొత్త పంటల సాగు చేసి, అధిక లాభాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం

**- ఆలేరు 1వ వార్డులో అధికారులు సత్వర స్పందన.**



ఆలేరు జులై 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో గత వారం రోజులుగా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఆగిపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు తెలియజేయగా,ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ని సమస్య పరిష్కారానికి ఆదేశించారు.కమిషనర్ స్పందనతో ఫీల్డ్‌లోకి వచ్చి కాలనీవాసులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యర్థన మేరకు జగన్మోహన్ రెడ్డికి చెందిన బోర్‌వెల్‌ను లీజుకు తీసుకొని తాత్కాలికంగా నీటి సరఫరా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఏ. ఎజాజ్ కూడా పాల్గొని అధికారులతో కలిసి పరిష్కారం కొరకు చర్చించారు.నీటి సమస్య తక్షణమే పరిష్కరించిన శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యను తెలియజేసినవారిలో దొనకొండ కృష్ణ,శివ,యాదగిరి,ఉప్పలయ్య,సాయి,మధు,శోభ,శ్రీలత,రవి తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవంనూ సెలవు దినంగా ప్రకటించాలి

**- వేడుకల నిర్వహణకూ ప్రభుత్వం 15కోట్ల రూపాయలు విడుదల చెయ్యాలి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (నిజం చెపుతాం)ఆదివాసీ తెగలు అత్యంత సంబరంగా నిర్వహించుకొనే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆగస్ట్ -9 నూ సెలవుదినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి, సాంస్కృతిక సంబరాలు ప్రతిబింబించేలా ఆదివాసీ కళాకారులతో వేడుకలను ప్రతి ఆదివాసీ గూడెం, గ్రామం, మండలాలతో పాటు గిరిజన సంస్థలు, విద్యాలయాలలో, రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం రూపాయలు 15కోట్లు నిధులు విడుదల చేయాలని, సోమవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్యాంపు కార్యాలయం నందు పంచాయతీ రాజ్ %ం% గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు, సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క గారికి ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబు నేతృత్వంలో ఆదివాసీ ఉద్యోగ, ప్రజా



సంఘాల ప్రతినిధులు గుండు శరత్ బాబు, సోడే వెంకటేశ్వర్లు, వజ్జా జ్యోతి బసు, కొమరం నర్సయ్య, అనిల్ కుమార్, అన్నవరం ఇంద్ర శేఖర్, తదితరులు కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ విషయంలో ఆదివాసీ వేడుకలు ఘనంగా నిర్వహించేలా కృషిచేస్తానని సానుకూలంగా స్పందించడంతో పాటు, ఆదివాసీ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆదివాసీ ప్రతినిధులతో మంత్రి తెలిపారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో ప్లాస్టిక్ నివారణపై వ్యాసరచన పోటీ






ఆలేరు జులై 14 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమిషనర్ %ం% డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు అలాగే జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు సోమవారం నాడు ఆలేరు పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ హై స్కూల్ నందు ప్లాస్టిక్ నివారణపై వ్యాసరచన పోటీ నిర్వహించబడింది.ఒక మార్పు %-% అభివృద్ధికి మలుపు అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలు తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు,పరిష్కారాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ పోటీలో విజయం సాధించిన విద్యార్థినులు,విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,వార్డు ఆఫీసర్లు,హెడ్‌మాస్టర్,స్కూల్ టీచర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంచేందుకు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# వర్షాకాల ముందస్తు సిసి రోడ్స్ పై ప్రత్యేక డ్రైవ్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 14 (నిజం చెపుతాం) సిసి రోడ్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను రోడ్ సేఫ్టీ డ్రైవ్ ద్వారా అరికట్టవచ్చని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ నగర్ లో రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్ల మరమ్మత్తును సకాలంలో పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈ ఈ హరిరాల్ నాయక్,ఏ ఈ రాజ్ కుమార్ కొంగ్ర హనుమంతు,సత్యపాల్ రెడ్డి, గణేష్,శేఖర్,సత్తార్, అంజిరెడ్డి , సల్ల




ప్రభాకర్ రెడ్డి, పద్మావతి కాలనీ అధ్యక్షుడు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రంగుల శేఖర్ పాల్గొన్నారు

# పేదలకు అండగా బీర్ల ఫౌండేషన్ సేవలు

ఆలేరు జులై 14 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్బనాపురం గ్రామానికి చెందిన బోడ మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు.వైద్యుల సూచన మేరకు రోజువారీగా బయోపాప్ మిషన్ వాడాల్సి ఉన్నా,ఆర్థిక స్తోమత లేక మిషన్ కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉన్నారు.ఈ సమస్యను గ్రామస్తులు ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి రూ.25,000.00 ఆర్థిక సహాయం అందజేశారు.దీంతో మిషన్ కొనుగోలు చేయగలిగిన బోడ మల్లయ్య కుటుంబం తీరని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడం బీర్ల ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుందని,విద్య,వైద్యం,పేదింటి ఆడపిల్లల పెళ్లికి మద్దతుగా నిలుస్తూ,బీర్ల అనిత సారథ్యంలో ఫౌండేషన్ సేవల ద్వారా ఎన్నో కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు.అనంతరం బోడ శ్యామల మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు బీర్ల ఐలయ్య మరియు బీర్ల అనిత ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాదల్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్,మండల నాయకులు బుగ్గ నవీన్,బోడ నరేష్,సీత సత్యనారాయణ,బోడ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల, జూలై 14 (నిజం చెపుతాం) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బి.సరోజా దేవి మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన

అలనాటి ప్రముఖ నటి బి. సరోజా దేవి మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భారతీయ సినిమా మరియు సంస్కృతికి ఒక అసాధారణ చిహ్నంగా ఎప్పటికీ గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. "ప్రముఖ సినీ నటి బి. సరోజా దేవి గారి మరణ వార్త నన్ను ఎంతగానో కలిచివేసింది. ఆమె విభిన్నమైన పాత్రల ద్వారా అనేక తరాల ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. వివిధ భాషల్లో, విభిన్న ఇతివృత్తాలతో ఆమె చేసిన సినిమాలు ఆమె బహుముఖ ప్రతిభను చాటాయి. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అని ప్రధానమంత్రి మోదీ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ పోటీలను నిర్వహించారు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 14 ( నిజం చెపుతాం) తేదీ 14జూలై, 2025 సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నారాయణపేటలోప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎస్సీఈఆర్టీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ పోటీలు నిర్వహించినారు ఈ పోటీలలో జిల్లాస్థాయిలో రెండవ బహుమతి కృష్ణవేణి గెలుపొందినది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా ఎక్కువ సంఖ్యలో జిల్లాస్థాయిలో పోటీలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తేవాలని తెలియజేశారు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ వెంకటేష్ మరియు ఏ యం ఓ విద్యాసాగర్ స్ ఓ శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారులు హెచ్ భాను



ప్రకాష్ ప్రధానోపాధ్యాయులకు సత్యనారాయణ సింగ్ మండల విద్యాధికారి బాలాజీ మరియు కనకప్ప వివిధ పాఠశాల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# తాలిపేరు ప్రాజెక్టు నుండి సాగునీటి విడుదల...

## - పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే,తెల్లం వెంకట్రావు

చర్ల,జూలై 14(నిజం చెపుతాం)తాలిపేరు ప్రాజెక్టు నుండి విడుదలయ్యే ప్రతి నీటిబొట్టును ఆయకట్టు రైతులు ఒడిసి పట్టుకుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సూచించారు.సోమవారం చర్ల మండలంలోని పెదమిడిసిలేరులో గల తాలిపేరు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.ప్రాజెక్టు నుండి వెలువడే నీటి ద్వారా రెండు మండలాల్లో దాదాపు 25 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక



ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపిడిఓ ఈదయ్య, తాలిపేరు డీఈ తిరుపతి,చర్ల పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.గారికి ఆర్‌టీఐ చట్టాల పుస్తకం అందజేత

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా, నిర్మల్ ఆర్డిఓ కార్యాలయం జూలై 14: సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) పరిరక్షణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. వినోద్, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో పీఐఓ (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) ఏ.ఓ.కి సమాచార హక్కు చట్టాల పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం సామాన్యుడికి ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని, ఇది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంచడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఆర్‌టీఐ చట్టంపై అవగాహన కల్పించడం, దాని అమలును పర్యవేక్షించడం తమ కమిటీ ప్రధాన లక్ష్యమని వారు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహా చట్ట హక్కు పరిరక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పహారాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన


హుజూర్ నగర్ జులై 14 నిజం చెపుతాం న్యూస్ కొప్పుల సైదిరెడ్డి మాజీ జెడ్పిటిసి, హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తుంగతుర్తి లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను దృష్టిలో పెట్టుకుని ఆదివారం సాయంత్రం నుండే హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ఎస్ శ్రేణులను మాజీ ప్రజా ప్రతినిధులను ముందస్తు అరెస్టులు చేయడం ఆ ప్రజాస్వామిక చర్యని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అభివర్ణించారు . పోలీసులు బైండోవర్ చేసిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి మాట్లాడుతూ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి మీటింగ్ ఉంటే 24 గంటల కంటే ముందు నుండే అక్రమ అరెస్టులు చేయడమేంటంటూ ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు ముఖ్యమంత్రి మీటింగ్ ను ఎక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ ప్రకటించినప్పటి కూడా నియోజకవర్గం లోని ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపరమైన వైఫల్యాలతో ప్రభుత్వంలో భయం మొదలైంది అని చెప్పడానికి నిదర్శనం అన్నారు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న బిఆర్ఎస్ నాయకత్వానికి గులాబీ సైనికులకు ఉద్యమాలు పోరాటాలు అరెస్టులు జైళ్లు కొత్త ఏమి కాదని వీటికి భయపడి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీల అమలుపై ప్రజల పక్షాన చేసే పోరాటం ఆపుతాం




అనుకోవటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారిచ్చిన దొంగ హామీలతో భంగపడ్డ నిరుద్యోగులు యువకులు విద్యార్థులు ఉద్యోగులు మహిళలు ఆటో కార్మికులు రైతులే నిలదీస్తారని అన్నారు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అంటే వ్యక్తికి రాజ్యాంగం ప్రసాదించిన బావ ప్రకటన స్వేచ్ఛను హరించి వేయడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ముందస్తు అరెస్టులతో కాంగ్రెస్ పార్టీలో భయం మొదలైంది అన్న విషయం అందరికీ అర్థం అయిపోయిందని అన్నారుఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులే అని మరోసారి నిరూపించారని ప్రభుత్వాన్ని ఎద్దేవా అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ అలీ మల్లెపల్లి నరసింహారావు సైదులు దుగ్గి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి....

చర్ల, జూలై 14(నిజం చెపుతాం) ఇసుక లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి అయింది. ఈ సంఘటన ఆదివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సుబ్బంపేట గ్రామానికి చెందిన మడకం రామకృష్ణ (40) ఆదివారం రాత్రి రోడ్డుపై వెళుతున్న క్రమంలో గొల్లగూడెం నుండి ప్రధాన రహదారిపై వస్తున్న లారీ ఒక్కసారిగా రామకృష్ణపై దూసుకెళ్లింది.దీంతో



రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు.అప్పటివరకు వరకు తమతో ఆనందంగా గడిపిన వ్యక్తి చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి... కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.మృతుడికి బార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు.భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు....

# మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 14 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్నగర్ లో ఇన్చార్జి ప్రిన్సిపల్ జి శ్రీనివాస్ అధ్యక్షతన మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి విద్యార్థి కౌన్సిలర్ గా నియమితులైన వై రామమూర్తి విద్యార్థులకు మాదకద్రవ్యాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వలన ఎలాంటి దుష్పరిణామాలు కు లోన్ అవుతారో వీడియో క్లిప్పింగ్ ద్వారా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బ్రహ్మాచారి శ్రీనివాస్ రెడ్డి నరసింహారావు నరసింహ రాజు నాగుల్ మీరా శోభారాణి ఉపేంద్ర జ్యోతి రవిబాబు గ్రంధపాలకులు శ్రీకాంత్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు




# ఇసుక లారీ ఢీ... నిండు ప్రాణం బలి..

## -మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలి.. బిఎస్పి - మండల అధ్యక్షులు కొండ చరణ్

చర్ల జులై14 (నిజం చెపుతాం) ఇసుక లారీ ఢీకొట్టడంతో ఒక నిండు ప్రాణం పోయింద బీఎస్పీ మండల అధ్యక్షులు కొండా చరణ్ ఆవేదన వ్యక్తం చేశారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వాం ఇసుక కాంట్రాక్టర్ అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామాల ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల మండలం లోని సుబ్బంపేట గ్రామంలో ఇసుక లారీ ఢీకొని మడకం రామకృష్ణ అనే వ్యక్తి మరణించారని ఇది ఎంతో బాధాకరమని అన్నారు రామకృష్ణ కుటుంబానికి బహుజన్ సమాజ్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలుపుతుందని. మడకం రామకృష్ణ మరణం కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఆరోపించారు. ఇసుక లారీల అతివేగాన్ని నియంత్రించకపోవడం ప్రభుత్వం తప్పేనని మడకం రామకృష్ణ మరణానికి నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానిక



అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన రహదారిపై లారీల నిలుపుదలను నివారించాలని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పేకాడ గ్రామానికి చెందిన కొప్పుల రాజా బిఎస్పి చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాజాకు డిఎస్పీ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ పార్టీ నాయకులు కొప్పుల రాంబాబు, ఎస్ కే జహీరుద్దీన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ బోర్ నీటి సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 14 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ పి ఎన్ టి కాలనీ లో వున్నా కాలనీ వాసులు చెప్పడంతో స్పందించి సొంత డబ్బులతో గత కొన్ని సంవత్సరాల నుండి నీటి బోరు మరమ్మత్తు చేసి, తిరిగి త్రాగునీరు అందుబాటులోకి తీసుకరావడంతో కాలనీ వాసులు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పాటేల్ కి మీ నిరంతర ప్రజాసేవా స్ఫూర్తికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేయడం జరిగింది. మీ సహాయం వల్ల మాకు బోర్ నీటి సమస్య తలరాత నుంచి ఉపశమనం కలిగింది అని ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ, మీ సేవలు ఎప్పటికీ కొనసాగాలని కోరుకుంటున్న కాలనీవాసులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్, చింతల బాబు, అఖిల్, అస్లాం,రాఘవ, నవీన్, సమీర్, జశ్వంత్, గోపి, వాసు, శ్రీను, శివ, సుమిత్, సాయి పాల్గొన్నారు.

# పి. ఆర్టి. యు. టీచర్స్ యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమం

నేరేడుచర్ల, జులై 14(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పి.ఆర్టి..యు. మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సోమవారం పిఆర్. టి యు. సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ఉపాధ్యాయులకు పిఆర్టియు సభ్యత్వాలను బాబు అందించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ నేడు ప్రభుత్వం చేపడుతున్న టీచర్ల వర్క్ అడ్జస్ట్మెంట్ పై ఉపాధ్యాయులకు సందేహాలను స్పష్టంగా తెలియజేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల పిఆర్టియు సంఘం ముందుంటుందని డిఏ బిల్లులు, జిపిఎఫ్ బిల్లులు త్వరితగతిన సాధించడానికి రాష్ట్ర సంఘం ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్య సాధనకు తోడ్పడుతున్నారని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పి ఆర్ టి సంఘం ఉపాధ్యాయ సమస్యలను సాధించడానికి నాయకులు కృషి చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు పి.ఆర్ టి.యు. సీనియర్ నాయకులు చల్ల ప్రభాకర్ రెడ్డి మజ్జిగ శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు శివశంకర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి కట్టా శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల సైదులు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శులు శ్రీధర్, నాగయ్య మహిళా కార్యదర్శి వి నాగవాణి, కే సైదయ్య పి శ్రీధర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరబాబు బి.కోజి భానుమతి నాగమణి జానకి రాములు లింగారావు ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# టూర్స్ అండ్ ట్రావెల్స్ సమస్యల పైన సభ్యత్వం

జడ్చర్ల జులై 14, (నిజం చెపుతాం)తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో శ్రీ వెంకటేశ్వరా టూర్స్ అండ్ ట్రావెల్స్ ఓనర్ కె వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యతము చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్టేట్ బోర్డు టాక్స్ ట్రాఫిక్ చాలన్స్ పార్కింగ్ గ్రీన్ టాక్స్ తదితర విషయాలపై మరియు టూర్స్ అండ్ ట్రావెల్స్ పై ఉన్న సమస్యలపైన చర్చించడం జరిగింది ఈరోజు మెంబర్షిప్ 60 మెంబెర్స్ సభ్యత్వం తీసుకోవడం జరింగింది తెలంగాణ తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ కె గోపాల్ రెడ్డి, ట్రెసెరేర్ కె హరీష్, ఆర్గనైజషన్ ఏలేటి బాల్ రెడ్డి, వార్ల.మధుసూదన్ రెడ్డి,ఎస్ మహేష్, ఎం సంతోష్ చారి,



గడ్డంపల్లి.జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నార

## చికిత్స పొందుతున్న రాములనుపరామర్శ



**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి..**

మాడ్గుల జూలై 14(నిజం చెపుతాం):కొలుకులపల్లి గ్రామానికి చెందిన బుర్రి రాములు గత నాలుగు రోజుల క్రితము వ్యవసాయ పొలంలో పాము కాటు వేయగా హైదరాబాద్ మాన్నెగూడ మహెూనియ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి రాములు ను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.తదనంతరం రాములు భార్య చంద్రమ్మకు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసికుమారుడు బుర్రి పోచయ్య, కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడి అధైర్య పడవద్దు అని చెప్పారు.

## బడుగు బలహీన వర్గాల్లో స్ఫూర్తి బహుజనఘన మన ఆవిష్కరణ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (నిజం చెపుతాం)లిబడుగు బలహీన వర్గాల్లో చైతన్య స్ఫూర్తి కలిగించేందుకు ప్రముఖ కవి రచయిత జూలూరి గౌరీ శంకర్ రచించిన బహుజన గణమన అనే దీర్ఘ కవిత సంపుటి పుస్తకాన్ని నేడు నిర్మల్ జిల్లా నడిబొడ్డున గలా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ సముదాయంలో బహుజన నాయకులందరూ కలిసి ఘనంగా ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ప్రముఖ కవి డాక్టర్ దామెర రాములు మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో అభివృద్ధి సాధించినప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం సాక్షిగా అందరికీ సమాన ఫలాలు అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమనవ్య కర్త డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ జనాభాలో సగం పైగా ఉన్నా బీసీలకు 50% రిజర్వేషన్లు అందినప్పుడే ఆర్థిక సామాజిక రాజకీయ పురోగతి సాధ్యమని , మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బలహీనవర్గాలందరూ ఏకతాటిగా ఉద్యమించాలని పేర్కొన్నారు. మరో అతిథి తుమ్మల దేవరావ్ మాట్లాడుతూ జూలూరి గౌరీ శంకర్ సామాజిక చైతన్య స్ఫూర్తిగా దీర్ఘకావ్యాన్ని రచించడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ దామర్ రాములు ,డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు చిలుక రమణ డా.వేణుగోపాల కృష్ణ ఆరేపల్లి విజయ్ కుమార్ ,నేరెళ్ల హనుమంతు, కత్రోజే అశోక్ సిరికొండ రమేష్ బిట్లింగ్ నవీన్ నాగోరావ్ బొంపాల చిన్నయ్య పోలీస్ భీమేష్ శనిగారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అత్యవసర సేవల వేగవంతానికి కొత్త పుంతలు



**- జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాల మేరకు డయల్ 100 వాహనాలకు నూతన జిపిఎస్ పరికరాల అమరిక**

**- జిపిఎస్ అమరికతో మరింత సమర్థవంతంగా మారనున్న డయల్ 100 సేవలు**


ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 14 (నిజం చెపుతాం)జిల్లా పోలీసింగ్‌లో పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో నడుస్తున్న మొత్తం 100 డయల్ వాహనాలకు నూతన జిపిఎస్ పరికరాలను అమర్చారు.ఈ ఆధునిక టెక్నాలజీ సాయంతో, అత్యవసర పరిస్థితులలో ఘటనాస్థలానికి పోలీసులు వేగంగా చేరుకోగలుగుతారు. వాహనాల గమ్యం, చలనం, స్థితి వంటి సమాచారం రియల్ టైమ్‌లో జిల్లా కంట్రోల్ రూమ్‌కు అందుబాటులోకి వస్తుంది. ఇది రెస్పాన్స్ టైమ్‌ను గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.ఈ చర్య ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుంది. పోలీస్ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా, ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి...

**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**- మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చింతకాని:**



మధిర, జూలై 14 నిజం చెపుతా%శీ%,మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామన్నారు. 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు



వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కుల్లో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్, బీమా 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నారన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక



కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు.మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో లివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని 4,590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, చింతకాని అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కూరపాటి కిషోర్ కుమార్, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ - వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో పుస్తకాలు పెన్నులు పంపిణీ కార్యక్రమం

హుజూర్ నగర్ జూలై 14 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి విజిట్ సందర్భంగా కార్యక్రమాలు గర్ల్స్ హై స్కూల్ నందు 100 పుస్తకాలు 100 పెన్నులు 10 తరగతిలో జిల్లా ఫస్ట్ వచ్చినవారికి గవర్నర్ వెండి కాయిన్స్ భావుకరణ అలాగే రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు వారికి ఇద్దరికీ వేయి రూపాయలు చొప్పున బహుకరణ చేశారు అలాగే వాసవి సత్రంలో పదిమంది మున్సిపల్ కార్మికులకు చీరలు బహుకరణ ఒక పోస్ట్ మాన్ ఒక పేపర్ బాయ్ కి సన్మానము పేద ఆర్యవైశ్య మహిళలకు ముగ్గురికి నగదు బహుకరణ ఒకరికి 25 కేజీల బియ్యం కూరగాయలు కిరాణా సరుకులు మట్టపల్లి రాజ్యలక్ష్మి గోశాల కి 6 ఫ్యాన్లు ఫీలింగ్ దాతలచే బహుకరణ వికలాంగు విద్యార్థులకు కి ట్లు పంపిణీ బిక్కమల్ల కృష్ణ గారు వెంపటి శబరి గారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉండి వాసవి క్లబ్ ద్వారా సేవ కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి సేవ చేయటం ప్రపంచంలో ఒక ఆర్యవైశ్యులకు మాత్రమే వాసవి క్లబ్ ద్వారా సేవలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు వీరవల్లి కొండలు వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝూన్సీ రాణి వెంకటేశ్వర్లు సెక్రెటరీ ప్రవల్లిక హరీష్ కోశాధికారి లీల రమేష్ ఓరుగంటి నాగేశ్వరరావు ఊరే వెంకయ్య దాస నాగేశ్వరావు సతీష్ ఆర్ సి జెడ్ సి రాం నరేష్ కాలంగి నరసింహారావు మట్టపల్లి శ్రీమన్నారాయణ బూరుగు శ్రీనివాసరావు ఉప్పల సతీష్ గుడిపాటి ప్రవీణ్ అత్తులూరి నరసింహారావు చిరంజీవి స్వామి గోపి చేపూరి అనంత రాములు చేపూరి లక్ష్మణరావు (మహేష్



వీడియో) వాసవి క్లబ్ సభ్యులు వనితా క్లబ్ సభ్యులు అందరూ కూడా పాల్గొన్నారు

# విద్య రంగ సమస్యల కై ముందుండి పోరాటం

తలమడుగు జులై 14( నిజం చెపుతాం ప్రతినిధి ): పిఆర్ టియు టియస్ సభ్యత్వన్ని ఉపాధ్యాయులు స్వీకరించాలని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి అన్నారు సోమవారం రాష్ట్ర పిలుపు మేరకు తెలంగాణ పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం తలమడుగు మండలం లోని జిల్లా పరిషత్ మండల పరిషత్ ఖోడదు ఉండం సుంకిడి కూచులపూర్ పల్సిబి పాఠశాలలో నిర్వహించారు సంఘం చేసిన కృషిని వివరిస్తూ సభ్యత్వం తీసుకోవాలని ఉపాధ్యాయులకు పిలుపునీచ్చారు ఈ సందర్బంగా పలువురు ఉపాధ్యాయ ఉ పాధ్యాయిని లు పి ఆర్ టి యూ సంఘం లో సభ్యత్వం తీసుకోవడం జరిగింది విద్య రంగం పైన ఉపాధ్యాయుల సమస్య పైన ముందుండి పోరాడేది కేవలం పిఆర్ టియూ సంఘం మాత్రమే అని ప్రభుత్వ పాఠశాల ల అభివృద్ధి కి ఎల్లవేళలా సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నర్సయ్య జనరల్ సెక్రటరీ సంతోష్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ మల్లు రవిని సన్మానించిన రమేష్ గౌడ్

మాడ్గుల జులై 14( నిజం చెపుతాం)నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా మల్లు రవి జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని ఆయన నివాసంలో గజమాలతో మాడ్గుల మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు జెల్ల రమేష్ గౌడ్, సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వంగూరు శ్రీనివాస్ రెడ్డి,పాలకూర్ల సత్తయ్య, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, భాస్కర్, రాత్లావత్ రఘు, నడిమాపల్లి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 75 ఫిర్యాదులు





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులురాగాఅత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతరశాఖలకుసంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండివచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ములుగు జిల్లా ప్రతినిది జూలై 14,(నిజం చెపుతాం) ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండలం లోని శంకరాజపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం 8 గంటలకు తాటి కృష్ణంరాజు వయసు 35 సంవత్సరములు గత కొన్ని నెలలుగా మద్యానికి బానిస అవడంతో అతని భార్య రోజు ఎందుకు మద్యం తాగుతున్నామని మందలించడంతో ఈరోజు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యం తాగి మద్యం మత్తులో క్షణికావేశంలో గడ్డి మందు త్రాగగా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినాడు అని చెప్పినాడు. అతని భార్య తాటి ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టండి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు,ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేడు ప్రజావాణికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మల్లురవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఎంపీ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉన్నత విద్యావంతుడు,పిలిస్తే పలికే నాయకుడు,క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా వ్యవహరిస్తూ నిరుపేదల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసే డా మల్లురవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, పెబ్బేరు మండల నాయకులు రంజిత్ కుమార్, యాపర్ల రామిరెడ్డి,



పెద్దమందడి మహేష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు...





**- మహిళా సంఘాల మగువలకు ఆర్థిక చేకుర్పు**

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. )**

ఏటూరునాగారం(ములుగు)జులై14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు అందించుట జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. ) సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.గత ఆర్థిక సంవత్సరం 2024-25 కు గాను రూ.223 కోట్ల లక్ష్యానికి గాను 2596 సంఘాలకు రూ.230 కోట్లు ప్రగతి (103.80%) సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా పురస్కారం అందుకున్నదని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2025 -26 గాను రూ.222 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 618 సంఘాలకు గాను రూ.54 కోట్ల 39 లక్షల ప్రగతి సాదించడం జరిగినదని, వ్యవసాయ పెట్టుబడితో పాటుగా ఇట్టి బ్యాంకు రుణాలతో మహిళలు వివిధ రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, చిన్న తరహా వ్యాపారాలు ఫ్యాన్సీ స్టోర్లు, కిరాణం, హొటల్, పిండి గిర్నీలు, చికెన్ షాపుల వంటి వ్యాపారాలకి పెట్టుబడులుగాఉన్న వ్యపారాలు పెంపొందించుకొడానికి ఉపయోగించుకోవడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

# ఎంపీ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవన్న నాయుడు..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ ఎంపీమల్లు రవి ప్రియతమ నాయకులు పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే నాయకులువనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి అత్యంత సన్నితుడు.తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి 75జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి. ఆధ్వర్యంలోఉద్యమకారుల ఫోరం కాంగ్రెస్ నేత మండ్ల దేవన్ననాయుడు మర్యాదపూర్వకంగా పూల బొకే అందజేసి జన్మదిన తెలిపారు. ఈ సందర్భంగా దేవన్న నాయుడు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని



అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ఎంపీ మల్లు రవి పనిచేస్తున్నారని తెలిపారు.

# అదృశ్యమైన ఆర్మీ జవాన్ మూడు రోజులుగా గాలింపు చర్యలు దొరకని ఆచూకీ


డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 14 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామపంచాయతీ పరిధిలోని పూసల తండాకు చెందినటువంటి ఆర్మీ జవాన్ మూడు నవీన్ 2021 సంవత్సరంలో ఇండియన్ ఆర్మీలో చేరి దేశ రాజధాని ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. 2023లో దంతాలపల్లి కి చెందిన సరితను వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు సంతానం కలరు. నవీన్ ఇటీవల తన భార్య సరితకు శస్త్ర చికిత్స నిమిత్తం తన సొంత కారులో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో గాల్బాడర్ ఆపరేషన్ చేయించాడు. సరిత ఆసుపత్రిలోనే ఉండగానే ఏం జరిగిందో ఏమో కానీ భార్య సరితకు చెప్పాపెట్టకుండానే



ఆసుపత్రి నుండి వెళ్లిపోయాడు. ఆసుపత్రిలో ఉన్న భార్య బంధువులతో పూసల తండాకు చేరుకుంది. కానీ భర్త ఇంట్లో లేకపోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. బంధువులంతా ఆరా తీయగా తాను ప్రయాణించిన కారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం డ్యాం వద్ద ఉందని విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శ్రీశైలం చేరుకుని నవీన్ కోసం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి అక్కడి పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టినారు. ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ రక్షణలో పాటుపడుతున్న ఆర్మీ జవాన్ కనిపించకపోవడంతో ఆ పూసల తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# 5 లక్షల ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం) రేవల్లి మండలం నాగపురం గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం కుమారుడు శ్రీశైలం తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్యం అందించేందుకు తమ ఆర్థిక స్తోమత సరిపోద్దంటూ వారి కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కలిసి తమకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కావలసిన ఎల్ వో సి మంజూరు చేయటకు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎమ్మెల్యే గారు చూపిన ప్రత్యేక చొరవతో ఆ బాధిత కుటుంబానికి రూ 5 లక్షల ఎల్ ఓ సి మంజూరయ్యింది. ఈ క్రమంలో... మంజూరైన 5లక్షల ఎల్ వో సి ని సోమవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే స్వయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కేబి నాయుడు, సురేందర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటు వచ్చినప్పుడు తక్షణం సి.పి.ఆర్ విధానాన్ని ఏర్పాటు చెయ్యాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి పి ఆర్, క్యాన్సర్, క్షయ, సీజనల్ వ్యాధులు, మధుమేహం, ఆర్.బి.ఎస్.కే పై ప్రోగ్రాం ఆఫీసర్ వారిగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఈ మధ్య అకస్మాత్తుగా గుండెపోటుతో అకస్మాత్తుగా ప్రాణాలు పోవడం చూస్తున్నామని దీనిని నివారించేందుకు గుండెపోటు వచ్చిన వారి ప్రాణం రక్షించేందుకు అత్యవసర సమయాల్లో నిర్వహించే సి.పి.ఆర్



విధానాన్ని జిల్లాలో సాధ్యమైనంత ఎక్కువమందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ముందుగా అందరూ జిల్లా అధికారులను, పోలీసు సిబ్బందిని, జిమ్ ట్రైనర్ లను, విద్యా శాఖలో పి.ఈ.టి లను, ఆశ వర్కర్లను, ల్యాబ్ టెక్నీషియన్ లను శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. జిల్లాలో క్యాన్సర్



వ్యాప్తి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు చేయాలని సూచించారు. ఆగస్టు 15 నుంచి నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను గుర్తించేందుకు ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని ఆదేశించారు.. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డా. రియాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం) బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి సంఘీభావంగా దయానంద్ ముదిరాజ్, నక్క రాములు యాదవ్, వనపర్తి



జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ-జేఏసీ ఇంచార్జ్ కావలి కురుమన్న,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్ ,వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి బంకల ఎల్లయ్య, జేఏసీ నాయకులు ఈశ్వర్ మహారాజ్, భగవంతు,జిల్లా నాయకులు,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ విద్యార్థి సౌమ్య శ్రీ కి న్యాయం జరిగే వరకు పోరాటం

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 14 (నిజం చెపుతాం)ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాల మేరకు నేడు వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో బాలికల విద్యార్థిలతో సౌమ్యశ్రీ కి జరిగిన అన్యాయం పట్ల నిరసన తెల్పడం జరిగింది ఎన్ ఎస్ యు ఐ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం లోని బాలాసోర్ లో ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం లో రెండోవ సంవత్సరం బీఈడీ చదువుకునే సౌమ్యశ్రీ అనే ఒక విద్యార్థి ని పాటలు చెప్పే సమీర్ సాహూ ఉ పాధ్యడు తనని లైంగిక వేధింపులు లకు గురిచేస్తున్నాడని ప్రధాన ఉ పాధ్యాడు కి చెప్పిన వాలు ఏ మాత్రం లెక్కచేయకుండా నిర్లక్ష్యం తో ఉండటం వల్ల తాను పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకోవడం జరిగింది . తోటి విద్యార్థి కాపాడడానికి వెళ్లి తను సగం గాయాలతో బ్రతికి బైట పడింది అ ఇద్దరి క్షతగాత్రులు భువనేశ్వర్ లోని ఎయిమ్స్ ఆస్పత్రి కి తరలించడం జరిగింది . దీని తదనత్రం అక్కడ వైద్యులు సౌమ్యశ్రీ యొక్క శరీరం 90% కాలిపోయింది అని తేల్చి చెప్పడం జరిగింది . ఈ సంఘటన జరగడానికి గల ముఖ్య కారణం ఫకీర్ మొహం విశ్వ విద్యాలయం యాజమాన్యం మరియు అక్కడి పోలీస్ ల నిర్లక్ష్యం మే కారణం .నరేంద్ర మోడీ " భేటీ బచావో భేటీ పడ్డావో "అనే కార్యక్రమం చేపట్టారు దేశంలో గానీ బీజేపీ పాలిత రాష్ట్రాలలో గానీ ఏ ఒక్క విద్యార్థి కి ఈ కార్యక్రమం ద్వారా న్యాయం జరగట్లేదు అన్నారు. ఏబీవీపీ లో పని చేసే విద్యార్థి కే భద్రత లేకపోతే సామాన్య విద్యార్థులకు ఎం భద్రత ఉంటుంది అని ఈ సభ ముఖంగా




ప్రశ్నినించడం జరిగింది .అలాగే సౌమ్యశ్రీ కి న్యాయం జరిగే వరకి ఎన్ ఎస్ యు ఐ పోరాడుతానే ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దగ్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి శ్రీకాంత్,గంధం కుమార సంగక్కర, శేషాంక్ సాగర్ , మహేందర్ సింగ్ కార్తీక్ , అనిల్ కుమార్, ఎంజి నబిల్, జానకి రాముడు యాదవ్,కే శవ కుమార్,లోకేష్, మూడవత్ సిద్ధార్థ , సూర్యవంశం శివ, కిరణ్,నరేష్ యాదవ్ పసుల శివ మరియు బాలిక విద్యార్థులు పాల్గొనడం జరిగింది .

# సాయి బాబా ఆలయం హుండీ దొంగ ఆరెస్ట్

ములుగు జిల్లా ప్రతినిది జూలై 14(నిజం చెపుతాం)ఏటూరునాగారం సాయిబాబా ఆలయం, రామన్నగూడెం శివాలయం లో హుండీ లు దొంగతనం చేసిన వ్యక్తిని సోమవారం రోజున ఏటూరునాగారం పోలిసులు ఆరెస్ట్ చేయడం జరిగింది. నిఘా నేత్రాల ద్వారా ఆలయంలో హుండీ దొంగతనం చేసి నగదు అపహరించిన వ్యక్తి ని గుర్తించడం జరిగింది. సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన రహదారి పై వాహన తనికీలు నిర్వహిస్తుడగా ఆదే సమయంలో ఆటు వైపు నుండి వస్తున్న వ్యక్తి పోలిసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలిసులు అతని పట్టుకుని విచారించగా ఏటూరునాగారం,రామన్నగూడెం ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడిన వ్యక్తి అని పోలిసుల విచారణలో వెల్లడింది. పట్టుబడిన వ్యక్తి చేలా సందీప్ వయస్సు 33 సం. లు, వీరపూర్ గ్రామం తాడ్వాయి మండలం గుర్తించడం జరిగింది. పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 రూపాయాలు స్వాధీన



పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుములు శ్రీనివాస్, ఏటూరునాగారం ఏస్ఐ ఏన్.రాజ్ కూమార్, కానిస్టేబుల్ సదానందం, హరిష్ తదితర పోలిస్ సిబ్బంది పాల్గోన్నారు.

# పప్పు జాతి పశుగ్రాసాలతో అధిక లాభాలు ..జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతిలాల్

**-రాజపేట లో ముగిసిన పశుగ్రాస వారోత్సవాలు**

రాజపేట,జూలై14(నిజంచెపుతాం)పప్పు జాతి పశుగ్రాసాల సాగుతో అధిక పాల ఉత్పత్తులు సాధించవచ్చునని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. రాజపేట మండల కేంద్రం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం పశుగ్రాస వారోత్సవాలు ముగింపు సమావేశం పాడి రైతులతో నిర్వహించారు. ముందుగా పశుగ్రాస వారోత్సవాల ప్రతిజ్ఞ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. పాడి పోషణ రైతులందరూ పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేయాలన్నారు,పప్పు జాతి పశుగ్రాసాలైన దశరథ గడ్డి,స్టైలు, మునగ,స్వీట్ పొటాటో,సుబాబుల్,లూసెర్న్ మరియు అలసంద పిల్లి పెసర మొదలైన పప్పు జాతి పశుగ్రాసాలను సాగు చేయాలన్నారు. దాంతో దాణ ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు వాడి పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్




గోపిరెడ్డి, రాజపేట మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. చంద్రారెడ్డి,డాక్టర్ రామచంద్ర రెడ్డి,డాక్టర్ భాస్కర్,రాజపేట మిల్క్ సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్,రాజపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్,కిషన్, కాకల్లా ఉదయ్, రామ్ చందర్ శ్రీశైలం,మహేష్,శ్రీకాంత్, ఆదర్శ రైతులు అంజిరెడ్డి ఐలేష్,లింగం పాల్గొన్నారు.

# అఖండ జ్యోతి కార్యక్రమానికి ఆహ్వానం

తలమడుగు జులై 14( నిజం చెపుతాం ప్రతినిధి ): ఈనెల 25వ తేదీ నుంచి తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో నెల రోజులపాటు జరిగే అఖండ జ్యోతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు నెల రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకోవడం జరుగుతుంది అని భక్తులు గ్రామస్తులు యువజన సంఘ సభ్యుల సహాయ సహకారాలతో ప్రతి రోజు పూజ భజన తీర్థ ప్రసాదాలు తో వైభవం నిర్వహించడం జరుగుతుంది అని వారు తెలిపారు ఈ సందర్భంగా గ్రామం లోని పలు అంశాల పైన ఎమ్మెల్యే తో చర్చించారు ఎమ్మెల్యే ను కలసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్ గ్రామస్తులు వెంకట్ రెడ్డి ఆశ్రమ భక్తులు శారదా గణపతి ఎరవేని జైపాల్ తదితరులు ఉన్నారు



# కల్తీ కల్లు నుండి గ్రామాన్ని రక్షించండి





**- కల్తీ కల్లుకు బానిస అయ్యి రోగాల బారిన పడుతున్న బాధితులు**
**- ప్రమాదలకు నిలయం గా కల్లు కొంపౌండ్**
**- వెంటనే అధికారులు కల్తీ కల్లు తయారీని అడ్డుకోవాలని గ్రామస్థుల డిమాండ్**
**- తనిఖీ చేపట్టి చర్యలు తీసుకుంటాం ఎక్సైజ్ శాఖ అధికారులు**

తలమడుగు జులై 14( నిజం చెపుతాం ప్రతినిధి ): కల్తీ కల్లు వల్ల గ్రామం లో యువకులు ప్రజలు రోగాల బారిన పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని ఖోడదు గ్రామ యువజన సంఘల సభ్యులు ఆరోపించారు సోమవారం గ్రామం లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో గ్రామం లో జరుగుతున్న కల్తీ కల్లు వ్యాపారాన్ని అరికట్టాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు ముందుగా గ్రామం లో ప్రధాన రహదారి వద్ద కల్తీ కల్లుకు వ్యతిరేకం గా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా యువజన సంఘాల సభ్యులు మాట్లాడుతూ వాస్తవానికి గ్రామం లో ఎటువంటి ఈత తాటి చెట్లు లేవని కల్లు తయారీకి ఆస్కారం లేదని కానీ నిషేధిత మత్తు పదార్థాలతో కల్తీ కల్లు తయారీ చేసి విక్రాయిస్తున్నారని ఇప్పటికె ఈ కల్తీ కల్లు కు బానిస అయ్యి కొంత మంది రోగాల బారిన పడి మంచానికి పరిమితం అయ్యారని పక్షవాతం ఇతర అనారోగ్య సమస్యలకు మూల కారణం కల్తీ కల్లె అని అన్నారు ముఖ్యం గా గ్రామం లోని కొంత యువత ఈ కల్తీ కల్లుకి అలవాటు పడి వారి భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు కల్లు తాగి ఎటువంటి పనులు చెయ్యకుండా తప్పతగి తిరుగుతున్నారు కల్లు కొంపౌండ్ రహదారి కి అనుకోని ఉండడం వల్ల తప్పతాగి రోడ్డు మీదకి రావడం వల్ల రహదారి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఇప్పటికి అయినా అధికారులు మేల్కొని గ్రామం లో తయారు అవుతున్న కల్తీ కల్లు అరికట్టి కల్లు కాంపౌండ్ ను ముసివేసి గ్రామస్తుల సమస్య ను తీర్చాలని అధికారులను కోరారు ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులను వివరణ కోరగా కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని త్వరలో కల్లు కొంపౌండ్ ను తనిఖీ చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు యూత్ సభ్యులు గంగ మల్లేష్ అశోక్ రవి శివకుమార్ సంతోష్ స్వామి లాస్మ రెడ్డి సంతోష్ వెంకటేష్ భోజరెడ్డి భూమన్న ప్రభాకర్ నరేష్ దత్తు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

**- ఎంఈఓ సలీం.**

కోదాడ,జూలై14( నిజం చెపుతాం ) ఆజాద్ నగర్ లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది అని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీమ్ షరీఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఆజాద్ నగర్ జి పాఠశాల ఆవరణలో దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాజీ వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్ దాతలు పిడతల శంకర్ పాల్గొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలడుగు వరమ్మ ,మండల విద్యాధికారిని దాతలను సాలువలతో పూల బోకేలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని అలాగే ప్రభుత్వం కల్పిస్తున కంప్యూటర్ విద్య ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్నం భోజనం లాంటి అవకాశాలను కల్పిస్తున్నారని దీనిని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని తెలిపారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ, మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు పాఠశాల అభివృద్ధిలో ఎంఈఓ గారి సహకారం ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని తెలిపారు దాతలు పిడతల శంకర్ దండాల





శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు డైరీలు, బెల్ట్ లు ఐడి కార్డులు అందజేశారు అలాగే మాజీ వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ పాఠశాలకు మైక్ సౌండ్ సిస్టం ని కుర్చీలు అందజేశారని కోదాడ గ్రామానికి చెందిన పిడతల శ్రీను పాఠశాలకు టేబుల్ కుర్చీలు అందజేశారనందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గంగాభవాని, ఎం. స్వరూప, వి. కవిత ,బి సుజాత ,కే.పరంజ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ...

నాగారం జూలై 14. నిజం చెపుతాం కొత్త రేషన్ కార్డులో పంపిణీకై ఈ రోజు తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి ఆదివారం బహిరంగ లేఖ వ్రాశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయాలని ఆరోపించారు. తక్షణమే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో వెంటనే అమలు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు గత రబిలో ఎస్సారెస్పీ ద్వారా నీరు రాకపోవడంతో వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించ లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.వానకాల సీజన్ ప్రారంభమైనందున ప్రభుత్వం వెంటనే ఎస్ఆర్ఎస్పి ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు. నియోజవర్గంలో ఉన్న పెద్ద చెరువులు రిజర్వయర్ లుగా చేసి తద్వారా ఏడాదికి రెండు పంటలకు సాగునీరు అదే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. నియోజవర్గం లో అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు.దీంతో అనేక గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి 24 గంటలు వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. తిరుమలగిరి లేదా తుంగతుర్తి మండల కేంద్రాల్లో 100 పడకల ఆసుపత్రిని నిర్మలించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని రెవెన్యూ



డివిజన్ గా ప్రకటించాలన్నారు అని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం కు మంజూరైన గురుకుల పాఠశాలకు నియోజకవర్గ పరిధిలో సొంత బిల్డింగులు నిర్మాణం చేపట్టాలన్నారు. తిరుమలగిరి మండల కేంద్రాల్లో ప్రభుత్వం అతిథి గృహాన్ని వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన నాగారం మద్దిరాల మండలాలు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మలించాలన్నారు. నాగారం మండలం ఫణిగిరి గ్రామం నుండి మామిడిపల్లి కంకర రోడ్డును బీటీ రోడ్డు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కొన్ని మండల కేంద్రాలలో కట్టిన డబల్ బెడ్ రూమ్ లు అర్హులైన నిరుపేదలకు పంపిణీచేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లులు అర్హులైన నిరుపేదలందరికీ ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో కేజీబీవిల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీసం వేతనము 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

## స్వామివారిని దర్శించుకున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్

యాదగిరిగుట్ట,జూలై14(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని సోమవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు, ప్రధానాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ డిఈఓ భాస్కర శర్మ స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.



## ఘనంగా- లయన్స్ క్లబ్ కాకినాడ రూరల్- నుతన క్లబ్ ప్రారంభోత్సవం

కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి):స్థానిక లయన్స్ క్లబ్ కమ్యూనిటీ భవనం లో నూతన లయన్స్ క్లబ్ లయన్స్ కాకినాడ రూరల్ ఘనంగా ప్రారంభించారు.ప్రముఖ దంత వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ క్లబ్ అద్యక్షులు గా లయన్ వెంకటేశ్వర రావు కార్యదర్శి గా లయన్ రంగనాయకులు కోశాధికారి గా ప్రమాణ స్వీకారం చేసారు.లయన్స్ పూర్వ గవర్నర్ లు లయన్ బాదం బాలకృష్ణ, లయన్ రమేష్ , లయన్ విశ్వేశ్వర రావు నూతన కార్యవర్గ సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించారు. గత సంవత్సరం లయన్స్ గవర్నర్ లయన్ ఈశ్వర రావు మాట్లాడుతూ"డా అడ్డాల సత్యనారాయణ 2000 వ సంవత్సరం నుంచి లయన్స్ క్లబ్ కాకినాడ ప్రొఫెషనల్ లో వివిధ హోదాలలో కొన్ని వందల వైద్య శిబిరాలు ,రక్తదాన శిబిరాలు ,పర్యావరణ పరిరక్షణ వంటి ఎన్నో సేవా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి,ఇప్పుడు ఈ నుతన క్లబ్ కి చార్టర్ అద్యక్షుడి గా బాద్యత చేపట్టడం ఆనందంగా ఉన్నదని,డా అడ్డాల ఇలాగే ఆయన సేవా కార్యక్రమాలు నిరంతరంగా చేయాలని కోరుకుంటునాను అని అన్నారు.కాబోయే లయన్స్ గవర్నర్ లయన్ చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా మన కాకినాడ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజల కు అత్యుత్తమ దంత వైద్యం అందిస్తూ ,అలాగే సమయం చిక్కినప్పుడు ఏదో సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలలో ఉండే వైద్యులు డా అడ్డాల ఈ నూతన క్లబ్ ని చాలా ప్రగతి పథంలో నిలుపుతారని అన్నారుఅనంతరం పూర్వ లయన్స్ గవర్నర్ ల చేతుల మీదుగా లయన్స్ కాకినాడ రూరల్ క్లబ్ కి లయన్స్ ఇంటర్నేషనల్ నుంచి వచ్చిన చార్టర్ ని అందజేసి క్లబ్ సభ్యులందరికీ లయన్స్ పిన్ లుసర్టిఫికెట్లను అందచేసారు. ఈ కార్యక్రమం లో లయన్ నిమ్మకాయల వెంకటేశ్వర రావు ,లయన్ తలారి రామచంద్ర రావు, లయన్ ప్రభుదాస్,



లయన్ మిరియాల రామచంద్ర రావు, లయన్ కామేశ్వరి, లయన్ కంచుమర్తి శ్రీనివాస్ ,నాళం కేసవ్ పలు లయన్స్ క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- నిరుపేదలకు అండగా వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి**



ఆత్మకూర్(ఎం) జులై 14(నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామానికి చెందిన భూషి మల్లయ్య ఇటీవల మృతి చెందరూ. వారి కుటుంబాన్ని పరామర్శించిన వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థి విభాగం నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**- స్మార్ట్ మీటర్ల రద్దుకై సీపీఐ దశలు వారి పోరాటం.**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు.**

కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి): హమాలీ ఆటో కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే బడ్జెట్ లో నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు సోమవారం ఉదయం స్థానిక రైల్వే గూడ్స్ యార్డ్ లో రైల్వే హమాలీ కార్మికల సమావేశం సాయిబాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు ధాపాలుగా అందోళన నిర్వహించిందని మధు గుర్తు చేశారు ఇప్పటకే ముఖ్యమంత్రి ను కలిసి వినతి పత్రాలు కూడా



ఇచ్చామన్నారు.స్మార్ట్ మీటర్ల రద్దు కోసం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కింద స్థాయి నుండి ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని 16 న మన సమర్లకోట లో



ప్రజాప్రదర్శన జరగనుంది అని దీనికి హమాలీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని మధు పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ , పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ , గద్దె వెంకటేశ్వరావు రామకృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా రాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 14( నిజం చెపుతాం) ఉప్పల్ జిహెచ్ఎంసి నూతన కమిషనర్ గా జి రాజు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు, గతంలో గద్వాల్ వరంగల్ మల్కాజిగిరిలో పనిచేసినట్టుగా తెలియజేశారు, ఇక్కడ పనిచేసిన ఆంజనేయులు సికింద్రాబాద్కు ట్రాన్స్ఫర్ అయినట్టుగా చెప్పారు,



## ఆంజనేయ నగర్ లో సుపరిపాలకు తొలి అడుగు

**- ఎంపీ సానా సతీష్ బాబు, కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు ఆదేశాలతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ.**

కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట ఆంజనేయ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టిడిపి నాయకులుచేపట్టారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ కరపత్రాలను పంపిణి చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎలావుందీ అని రమణయ్యపేట టీడీపీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ శేఖర్, మహిళా నాయకురాలు 57వ బూత్ కన్వీనర్ రత్నం ప్రజలను అడిగి తెలుసుకున్న తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు రూరల్ టిడిపి కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు దంపతుల ఆదేశాలతో ఏడాదిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఏ రకంగా అందాయి అనే విషయాన్ని డోర్ టు డోర్ వెళ్లి తెలుసుకుంటున్నామని. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తామని అన్నారు. ఏ ఇంటికి వెళ్ళినా ఎంతో ఆనందంగా పథకాలు మాకు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం అని వాళ్లే కరపత్రాలు తీసుకొని టిడిపికి జై



కొడుతున్నారని అన్నారు.

## డాక్టర్ గండూరి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు...



గండిపేట్, జూలై 14 (నిజం చెపుతాం): టీజీవో నగర అధ్యక్షులు డాక్టర్ గండూరి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మొన్నే పోయిన కృష్ణ యాదవ్, టీజీవో జిల్లా కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్. కేంద్ర సంఘ నాయకులు శిరీష రెడ్డి. శ్రీరామ్ రెడ్డి. సయ్యద్. వాజిదు, వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .

## రెండు చోట్ల చోరీలు... ఐదుగురు నిందితులు అరెస్ట్

**-17.50 లక్షల చోరీ సొత్తు స్వాధీనం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 14: –జిల్లాలో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారి నుండి 17.50లక్షల రూపాయల విలువ చేసే 135గ్రాముల బంగారు ఆభరణాలు,1567గ్రాముల వెండి ఆభరణాలను, ఒక పల్సర్ మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. వీరిలో నలుగురు కాకినాడ జగన్నాధపురం సత్యదేవ నగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, యానం బాలయోగి నగర్ ప్రాంతానికి చెందిన మల్లాడి దుర్గాప్రసాద్, కాకినాడ గొడారి గుంటకు చెందిన కాలాడి అర్జునరావు, బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామానికి చెందిన గొర్రిపూడి వెంకటరమణలు కాకినాడ జిల్లాలో ఉన్న వివిధ స్టేషన్లోనూ, మరొకరు కాకినాడ జగన్నాధపురం ఏటిమొగ ప్రాంతానికి చెందిన రేకాడి వెంకటేశ్వర్లు కాకినాడ పోర్ట్ స్టేషన్ పరిధిలో ఈ చోరీలకు పాల్పడినట్లు డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ చెప్పారు. సోమవారం డిఎస్పి పాటిల్ కాకినాడ రూరల్ సీఐ డిఎస్ చైతన్యకృష్ణతో కలిసి చోరీకి సంబంధించిన వివరాలను విలేకరులకు వెల్లడించారు. గంపల సతీష్, మల్లాడి దుర్గాప్రసాద్, కాలాడి అర్జున రావు, గొర్రిపూడి వెంకటరమణలు ముఠాగా ఏర్పడి చోరీలు చేస్తున్నారన్నారు. 5కేసులలో వీరిని అరెస్ట్ చేశామన్నారు. కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మరో కేసులో రేకాడి వెంకటేశ్వర్లును అరెస్ట్ చేశామన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు దొంగలకు కనిపించే విధంగా బయట గేటుకు పెద్ద తాళం కప్పులు వేయవద్దని సీఐ చైతన్య కృష్ణ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో క్రైమ్ సీఐ వి కృష్ణ, పోర్ట్ సీఐ పి సునీల్ కుమార్, ఇంద్రపాలెం ఎస్సై ఎమ్ వీరబాబు,



ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది రాంబాబు, మెయిన్, ప్రసాద్, శ్రీను, సతీష్, చిన్న, నారాయణరెడ్డి, సూర్య, పుల్లయ్య, గోవిందు, వర్మ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు.. పేర్ల చేర్పులు, మార్పుల ప్రక్రియ షురూ




కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి): కొత్త రేషన్ కార్డుదారులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కొత్తగా ఇవ్వనున్న బియ్యం కార్డులకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం మే 7వ తేదీ నుంచి ప్రత్యేక ప్రక్రియ ప్రారంభించింది. కుటుంబ సభ్యుల విభజన, మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పు, కొత్త సభ్యుల చేర్పు వంటి అంశాలకు కూడా ఈ సందర్భంగా అవకాశం కల్పించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తమ భూములను ఆన్లైన్ చేయాలని రైతుల వినతి...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు), జూలై 14: – ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం సర్వే నెంబరు 59/2లో ఉన్న సుమారు 80 ఎకరాల భూమి ఉందని దానిపైన 70 మంది రైతులు వరకు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఆ గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ రైతులు మాట్లాడుతూ తాము సుమారు 60 ఏళ్ల నుంచి ఆ భూమిని కొనుగోలు చేసి తామందరం వ్యవసాయం చేసుకుంటున్నామని చెప్పారు. గతంలో ఆన్లైన్లోనే ఉండేదని ఏడాది క్రితం జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాల్లో భాగంగా తమ గ్రామంలో నిర్వహించిన రీ సర్వేలో ఆన్లైన్ అడంగల్ నందు నమోదు కాలేదన్నారు. ఈ విషయంపై ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం వెళ్లి కలిసినా వారు స్పందించలేదని ఈ సమస్య కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పరిధిలో ఉంటుందని ఆయనే ఈ సమస్యను పరిష్కరిస్తాడని చెప్పారన్నారు. ఆన్లైన్లో 1బిబి అడంగల్లో నమోదు కాని కారణంగా తమకు వ్యవసాయం చేసుకునే నిమిత్తం రుణాలను బ్యాంకులు మంజూరు మంజూరు చేయటం లేదన్నారు. అందువల్ల తమ సమస్యను తక్షణమే పరిష్కరించి అడంగల్ 1బిబిలో నమోదు చేయించాలని ఉద్దండ జగన్నాధపురం రైతులు కోరారు.



# వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (డబ్ల్యూ జె హెచ్ ఎస్) నువ్వు తక్షణమే అమలు చేయాలి

**- వైద్య ఆరోగ్య శాఖామంత్రికి జాప్ డిమాండ్.**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ద్వారా వినతిపత్రం సమర్పించిన జాప్ సభ్యులు.**



కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి):గత కొంత కాలంగా నిలిచిపోయిన వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీంను తక్షణమే పునరుద్దరించా లని జర్నలిస్ట్ అసోషియేష న్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ను జాప్ బృందం కలిసింది. ఆయన ద్వారా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల వైద్య సేవలకు సంబంధించిన సమస్యలను వారు పడుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుపిఎస్ఎం కృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీలో అందుబాటు లో లేని పలు వైద్య సేవలు వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం (డబ్లూ జె హెచ్ ఎస్) ద్వారా అమలవుతున్నా యని తెలిపారు. అయితే ఆన్లైన్లో జర్నలిస్టుల హెల్త్ స్కీం యాక్టివేషన్ లో ఉన్నట్లు చూపుతున్నా ప్రాసెస్ లో మాత్రం అది జరగడంలేదన్నారు. ఆపరేషన్ చేయించుకునేవారికి అసలు ఫైలింగ్ జరగని పరిస్థితి ఉందన్నారు. ఈ స్కీం అమలుకు అయ్యే సొమ్ములో ప్రభుత్వ వాటాతో పాటు, జర్నలిస్టుల వాటా కూడా ప్రతి ఏడాది ఉ ంటుందన్నా రు. జిల్లా అధ్యక్షులుఎంఎన్ఎస్ కనకాద్రి మాట్లాడుతూ చాలా కాలంగా ఈ పథకం అమలు కాకపోటంతో జర్నలిస్టులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారని తెలిపారు. జర్నలిస్టులు ప్యానెల్ అసుపత్రులను సంప్రదిస్తే చర్చల దశలోనే ఉందని చెబుతున్నారని తెలిపారు. ఈ పథకం పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయితే జర్నలిస్టుల స్కీం అమలులోకి వచ్చే వరకూ జర్నలిస్టుల వైద్యానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను కోరగా దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆయన జిల్ల వైద్యాధికారికి తగిన గిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజు,ప్రకాష్,రమేష్,పితాని రాము,గీసాల శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కార్యాలయానికి 642 ఆర్జీలు



కాకినాడ, జూలై 14 (నిజం ప్రతినిధి): ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోసం జల నుంచి అందిన అర్జీలపై సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను త్వరితగతిన అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జేసీ రాహుల్ మీనా..జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, హౌసింగ్ పీడీ ఎస్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి ఎ. శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన ఆలకించి, వారీ అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్ లైన్ లో దరసదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుండి 642 అర్జీలు అందగా వాటన్నిటినీ ఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు. ప్రజల నుండి అందిన ప్రతి అర్జీని నిర్దిష్ట కాలపరిమితి లోపు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారాలను అందించాలని జేసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులు చేసిన నలుగురు కీచకులకు కఠిన శిక్షలే పరిష్కారం

**- పిడిఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్లి**
**- ప్రజా సమస్య పరిష్కార వేదిక లో ఫిర్యాదు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా వారికి వినతి చేశారు**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 14 :-కాకినాడ రంగారాయ మెడికల్ కాలేజీలో పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు కీచకులను తక్షణమే శిక్షించాలని చేయాలని, పోక్సో చట్టం మరియు సుమోటోగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పీడీఎస్ యు ) రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ డిమాండ్ చేశారు. వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ ల్యాబ్లో అంటెండెంట్గా పనిచేస్తున్న వాడ్రేవు కళ్యాణ్ చక్రవర్తి, బోడే జిమ్మీ రాజు, సరిపల్లి గోపాల్ కృష్ణ, కొప్పిశెట్టి వీర వెంకట సత్యనారాయణలు కలసి దాదాపు 50 మంది విద్యార్థినులను అసభ్యంగా తాకిన ఘటన యావత్తు జాతి సిగ్గు పడవలసిన విషయం అని అన్నారు., ఇది విద్యా వ్యవస్థపై పడ్డ మచ్చ అని పేర్కొన్నారు. ఇలాంటి నరరూప రాక్షసులను శిక్షించకపోతే మరింత మంది విద్యార్థినులు బలైపోతారని హెచ్చరించారు. పాఠశాలల నుంచి కళాశాలల వరకూ విద్యార్థినులు భద్రత లేని భయభ్రాంతిలో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని బి.సిద్ధూ ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపులు, మానభంగాలు, హత్యలు రోజురోజుకూ పెరిగినా ప్రభుత్వం మౌనం వీడడం లేదని విమర్శించారు. బాధిత విద్యార్థినులకు న్యాయం జరగాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై కాకినాడలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్కు ప్రత్యేక వినతిపత్రం సమర్పించామని, తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యమంలో ఉమ్మడి జిల్లా నాయకులు కె. నవీన్, కె. మనోహర్ తదితరు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మె జయప్రదం చేసిన కార్మికులకు అభినందనలు

**- కేంద్ర కార్మిక సంఘాలు.**
**- కనీసవేతనం 26 వేలకై పోరాటాలకు పిలుపు.**



కాకినాడ,జూలై 14 (నిజం ప్రతినిధి): నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఇచ్చిన జూలై 9 సమ్మె పిలుపును కాకినాడ జిల్లాలో విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కేంద్ర కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన సమ్మె సమీక్షా సమావేశాన్ని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అధ్యక్షతన కచేరిపేట సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. 4 లేబర్ కోడ్లు దేశంలో అమలు జరిగితే భద్రత కలిగిన ఉద్యోగులు సైతం అసంఘటితరంగ కార్మికులుగా మారిపోవాల్సి వస్తుందని, సుమారు మూడు కోట్ల మంది గిగ్ వర్కర్లు, స్కీం వర్కర్లు కార్మిక చట్టాల నుండి తొలగించబడతారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులైతే బానిసలు కంటే దారుణంగా శ్రమదోపిడికి గురవుతారని, బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలసీల పట్ల కార్మికులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ధరలకనుగుణంగా ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా 26 వేలు కనీస వేతనం అమలకై జరిగే పోరాటాలకు కార్మికులు సిద్దపడాలని పిలుపునిచ్చారు. సమ్మె సందర్భంగా జరిగిన పొరపాట్లను సరిచేసుకుంటూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్య పోరాటాలు కార్మికుల ప్రయోజనాల కొరకు కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పెంచిన పని గంటలను తక్షణ ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, ఐఎన్టియుసి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, ఏఐసిసిటియు రాష్ట్ర నాయకులు గొడుగు సత్యనారాయణ, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సేవలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



లి బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు .లి ఈ కార్యక్రమంలో ప్రజలు,నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# గవర్నర్గా అశోక్ గజపతిరాజు నియమించబడటం పట్లా శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల( నిజం చెపుతాం) విలువలతో కూడిన రాజకీయాలకు,మచ్చలేని ప్రజా సేవకు మారుపేరుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, గోవా గవర్నర్ గా నియమితులు కావడం సంతోషకరం. వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.. నిబద్ధత,రాజనీతులకు నిలువుటద్దం అశోక్ గజపతిరాజు,ఆయనకి దక్కిన ఈ గౌరవం ఉత్తరాంధ్ర ప్రజలకే కాక తెలుగువారికి దక్కిన గౌరవంగా,మాకు స్వయంగా దక్కినంత సంతోషం. నిష్కపటత్వం, పరిపాలనా జ్ఞానం మరియు ప్రజా సేవకు పేరుగాంచిన రాజనీతిజ్ఞుడు - ఆయన నియామకం ఆంధ్రప్రదేశ్కు గర్వకారణం. అశోక్ గజపతిరాజు గారి సుదీర్ఘ రాజకీయ అనుభవం, పాలనా పరమైన పరిజ్ఞానం గోవా రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తాయని మనస్పూర్తిగా ఆశిస్తున్నాను. ఆయనకు ఈ కొత్త బాధ్యతలతో విజయవంతమైన పదవీకాలం కలగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు తెలపడం జరిగింది ..

# మంత్రి నారాలోకేష్ ను కలిసిన ఏసి శ్రీ కాంత్ రెడ్డి

**- పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విన్నపం**



ఆదోని జులై 14 (నిజం న్యూస్ ) సోమవారం ఆదోని అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ ను టీడీపీ నాయకులు ఏ సి శ్రీకాంత్ రెడ్డి కలిశారు. పట్టణానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి లో భాగంగా రోడ్ల విస్తరణ అలాగే ప్రత్యేకంగా జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ త్రాగునీరు అందించాలనే అంశాన్ని కోరానని. అలాగే, ఆరేకల్ వద్ద జరుగుతున్న హాస్పిటల్ నిర్మాణంను అత్యవసరంగా పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించానని. పరిశ్రమల అభివృద్ధి కోసం సెజ్ ఏర్పాటు అవసరమని విన్నవించానని. వేదావతి, ఆర్డీఎస్ కాలువల అభివృద్ధి ద్వారా సాగునీటి సమస్యలు పరిష్కరించాలన్న అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిపారఅంతేకాకుండా... తన స్వగ్రామం 104 బసాపురం గ్రామ అభివృద్ధి కోసం పక్కా ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉందని లోకేష్ కు వివరించానని. ఇందుకోసం మా గ్రామంలో సరైన స్థలాన్ని ఎంపిక చేసి, వెంటనే స్థలాల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించాలన్న అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి. గ్రామ అభివృద్ధి – ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని ఏసీ శ్రీ కాంత్ రెడ్డి అన్నారు

# అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్గా నియామకం పై హర్షం వ్యక్తం చేసిన పల్లం సరోజినీ జీవన్



బాపట్ల (నిజం చెపుతాం )తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గారికి గవర్నర్గా నియమించడం పట్ల ఈ గౌరవం ఉత్తరాంధ్ర ప్రజలకు, తెలుగువారికి దక్కిన గౌరవంగా భావించాలని పల్లం సరోజినీ జీవన్ అన్నారు .విలువలతో కూడిన రాజకీయాలకు, మచ్చలేని ప్రజా సేవకు మారుపేరు అశోక్ గజపతిరాజు. గోవా అభివృద్ధికి అశోక్ గజపతిరాజు అనుభవం మార్గదర్శకం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము అని బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు

# రక్షణ శాఖ ఆధ్వర్యంలో నైతిక విలువల పై అవగాహన సదస్సును




నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై15 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు బిక్కవోలు రక్షణ శాఖ ఆధ్వర్యంలో నైతిక విలువల పై అవగాహన సదస్సును పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి సభాధ్యక్షులుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిక్కవోలు మండల ఎస్సై రవిచంద్ర కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నటువంటి అనేక చెడు ప్రభావాల గురించి వాటిని అధిగమించి ఏ విధంగా భవిష్యత్తులో ముందుకు వెళ్లాలి, డ్రగ్స్ సిగరెట్ మందు జూదం వంటి కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మొబైల్ వాడకం తగ్గించి అవసరానికి మాత్రమే వాటిని వినియోగించాలని సూచించారు,ఎవరైనా పాఠశాలలోనూ పాఠశాల వెలుపల శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని విద్యార్థులు అలాంటి అన్ని కార్యక్రమాలకు దూరంగా ఉండి, మంచిని అలవర్చుకొని విద్యను క్రమశిక్షణతో అభ్యసించి ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే ఎస్ఓఎస్ యాప్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడానికి ఎలాంటి నైతిక విలువలతో కూడిన అవగాహన సదస్సులు ఉపయోగపడతాయని కార్యక్రమాన్ని నిర్వహించిన బిక్కవోలు పోలీస్ శాఖ వారికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోణాల సత్తిరాజు, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరిరెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారంపూడి యువ రాజారెడ్డి,తల్లిదండ్రుల కమిటీ సభ్యులు జక్క వీరభద్రం,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,బిక్కవోలు పోలీసు సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆలేరు పట్టణంలో పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా

ఆలేరు జూలై 14 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తులపై దీంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అలాగే కొన్ని ప్రాంతాల్లో దొంగలు పడడంతో,ఈ నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించేందుకు,అలాగే దొంగతనాలను అరికట్టేందుకు ఆలేరు పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం సాయంత్రం సమయంలో పట్టణంలోని ప్రధాన రహదారి (మెయిన్ రోడ్),మార్కెట్ ప్రాంతాలు,కాలనీలు తదితర ప్రాంతాల్లో పోలీసులు కాలినడకన పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను కలుసుకుని మేమున్నాం %-% భయపడవద్దు అనే సందేశాన్ని అందించారు. దొంగతనాలు,చోరీలు,అ అనుమానాస్పందగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక పోలీస్ అధికారుల ప్రకటనలో పట్టణంలోని ప్రజలు భయపడవలసిన అవసరం లేదనీ,మీరు నిశ్చింతగా ఉండాలని,రాత్రివేళల్లో కూడా పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తారనీ అన్నారు. ఎవరికైనా అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై వెంటనే 100కి ఫోన్ చేయాలని అన్నారు. ఫుట్ పెట్రోలింగ్ దృశ్యాలు స్థానిక ప్రజల్లో విశ్వాసం పెంచేలా పనిచేశాయి. కొందరు వృద్ధులు,మహిళలు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడుతూ,ఇలాంటి చర్యలు తరచూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

